


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 29 సెప్టెంబర్ 2022 గురువారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 226


**తిరుమలలో నేడు**


**శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు**



సింహ వాహనం

**ఇంద్రకీలాద్రిపై నేడు**

**శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు**



శ్రీ అన్నపూర్ణా దేవి

# మహానటుడు!

- బోటు షికారు కోసం చెరువును కబ్జా చేసిన ఘనుడు
- 400 మంది రైతుల నోట్లో మన్ను
- తన సరదా కోసం 2వేల ఎకరాల ఆయకట్టును బీడుగా మార్చిన వైనం
- మాట వినలేదని దళిత కలెక్టర్ గంధం చంద్రుడును పంపించిన కేతిరెడ్డి
- గుడ్‌మార్నింగ్ ధర్మవరం పేరుతో కమలాసన్‌ను మించిన నటన

4







## గనులను దోచేస్తున్న వైసీపీ దొంగలు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు



8

రాక్షసపాలన నుంచి..


## విముక్తి కలిగించు తల్లీ!



ఉండవల్లిలో అమ్మవారికి లోకేష్ పూజలు

5

# మహాపురుషుడి మైలురాళ్లు





## మహిళా విశ్వవిద్యాలయం

సమాజంలో సగ భాగం ఉన్న మహిళల విద్యాభివృద్ధి కోసం 1983లో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని తిరుపతిలో స్థాపించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### మెరుగైన విద్య కోసం...

1996లోనే ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ విద్యని ప్రవేశపెట్టి 1.5 లక్షల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతోపాటు 1998లో 88,438 విద్యా కమిటీలు, 47,655 మంది విద్యా వాలంటీర్లను నియమించారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్


మానవసేవా పరమార్థాన్ని
ఆ దైవం నాకు
ప్రబోధించిన రోజే
నా జీవితాన్ని
తెలుగుజాతికి
అంకితం చేశాను
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : బీసీ సబ్‌ప్లాన్ పెట్టి చట్టభద్రత
102
98% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
మూడున్నరేళ్లలో బీసీలకు చెందిన రూ.26,400 కోట్ల నిధులు దారిమళ్లింపు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# మహానటుడు!



- బోటు షికారుకోసం చెరువును కబ్జా చేసిన ఘనుడు
- 400మంది రైతుల నోట్లో మన్ను
- తన సరదా కోసం 2వేల ఎకరాల ఆయకట్టును బీడుగా మార్చిన వైనం
- మాట వినలేదని దళిత కలెక్టర్ గంధం చంద్రుడును పంపించిన కేతిరెడ్డి
- గుడ్ మార్నింగ్ ధర్మవరం పేరుతో కమలాసన్ మించిన నటన

*(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనంతపురం)*


గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ ఉదయాన్నే లేచి వీధుల్లో తిరుగుతూ అమ్మా, అక్కా, చెల్లీ అంటూ ఎనలేని ప్రేమ కురిపించేస్తూ అధికారులకు ఒకేఒక్కడు సినిమా హీరో స్టయిల్‌లో సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కరించేసినట్లుగా కనికట్టుచేస్తున్న మహానటుడు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి. ఈయన సోషల్ మీడియాలో చేసే హల్‌చల్ చూసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సైతం ఫిదా అయిపోయి ఇటీవల తాడేపల్లి ప్యాలెస్‌లో జరిగిన ఒక సమావేశంలో మిగిలిన వారు ఈయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ముఖ్యమంత్రినే బురిడీకొట్టించిన ఈయన వాకచక్యంచూసి అనంతపురం జిల్లాలోని సహచర వైసిపి ఎమ్మెల్యేలు ముక్కున వేలేసుకున్నారు. ఈయన చేసే హడావిడి అంతా ముందుగా నాటకానికి ముందు రిహార్సల్ చేసుకున్నట్లుగా పక్కా ముందస్తు ప్రణాళిక ప్రకారమే సాగుతుంది. కమలాసన్ మించి కేతిరెడ్డి చేసే నటనను వాస్తవమని భ్రాంతికలిగించేలా సోషల్ మీడియాలో ప్రచారానికి ఈయన చేసే ఖర్చు అక్షరాలా నెలకు రూ.10లక్షల రూపాయలు. పొరుగున ఉన్న బెంగుళూరు నుంచి స్పెషల్ ఎఫెక్ట్ లకోసం రప్పించిన నిపుణుల బృందం కోసం ఏకంగా ఒక గెస్ట్ హౌస్ నే మెయింటెయిన్ చేస్తున్నారంటే ఈయన మ్యాజిక్ ఏ రేంజిలో ఉంటుందో అర్థంచేసుకోవచ్చు.

## వేధింపులకు కేరాఫ్ వెంకట్రామిరెడ్డి!

ఇక విషయానికొస్తే ఈయన గుడ్ మార్నింగ్ ధర్మవరం సందర్భంగా చేసే యాక్షన్, చెప్పేమాటలు వింటే నీతి, నిజాయితీలకు నిలువుటద్దమేమోనని తెలియని వారు మోసపోతుంటారు. ఆయన రెండో ఓరూపం మాత్రం వేరుగా ఉంటుం ఓది. ఇటీవల ఈయన తన పరంపరలో భాగంగా "వార్డుల్లో వాలంటీర్లు కరప్షన్ చేస్తున్నారు, మర్యాదగా వారు జనాల వద్దకు వెళ్లి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేయండి, జనాల వద్ద డబ్బులు తీసుకున్నట్లు రుజువైతే చెప్పుతో కొడతా" అంటూ ఓ వాయిస్ రికార్డును పంపారు. అంతకుముందు రోజు గుడ్ మార్నింగ్ ధర్మవరంలో సరిగా పనిచేయని సచివాలయ ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోవాలంటూ హూంకరించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. గ్రామస్థాయి నుంచి మండలస్థాయివరకు అధికారులందరి లూప్ హోల్స్ తెలుసుకొని వారిని బెదిరించి తమకు కావాల్సిన అడ్డమైన పనులు చేయించుకోవడం ఈయన రోజువారీ పర్యటనల వెనుక అసలు రహస్యం. మాటవినని అధికారులను బెదిరించడం, బదిలీల పేరుతో వేధించడం ఈయనకు వెన్నతోపెట్టిన విద్య. కొంతకాలం క్రితం ధర్మవరం నియోజకవర్గంలో నిషేధిత జాబితాలో ఉన్న భూములను తప్పించి తాము చెప్పినవారికి రిజిస్ట్రేషన్ చేసేలా వీలుకల్పించాలని మాజీ కలెక్టర్ గంధం చంద్రుడుపై కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వత్తిడితెచ్చారు. ప్రగతిశీల భావాలు కలిగిన దళిత కలెక్టర్ చంద్రుడు అందుకు ఒప్పుకోక పోవడంతో ఆయనను బదిలీచేయించే వరకు కేతిరెడ్డి నిద్రపోలేదు. కలెక్టర్ బదిలీ తర్వాత ధర్మవరం నియోజకవర్గంలో ప్రభుత్వాధికారులపై ఈయన వేధింపులు పతాకస్థాయికి చేరాయి. నేను చెప్పినపని చేస్తారా, లేదా, కలెక్టర్ నే పంపించాను, మీరెంత అంటూ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ తమ దందాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు.

## బోటింగ్ సరదా కోసం రైతుల జీవితాలతో చెలగాటం!

ధర్మవరం శివార్లలో సుమారు 400మందికి పైగా రైతులు సాగుచేసుకునే 2వేల ఎకరాల భూమి సాగు నీటికి ధర్మవరం చెరువే ఆధారం. అయితే 2019 ఎన్నికల తర్వాత సెటిల్మెంట్లు, దందాలతో ఊహించని విధంగా వచ్చిపడిన వందలకోట్ల సంపదలో కొంత భాగాన్ని విలాసాల కోసం వెచ్చిస్తూ తన సరదాలు తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో వెంకట్రామిరెడ్డి చెరువుని ఆనుకొని సుమారు 100 ఎకరాల్లో ఒక విలాసవంతమైన ఫామ్ హౌస్ ను నిర్మించుకున్నారు. ఇందులో చెరువులో అంతర్భాగ మైన 15ఎకరాలను పూడ్చి ఆక్రమించుకు న్నారు. రెవిన్యూ అధికారులను లోబర్చుకొని సర్వేనంబర్ 902 నుంచి 908వరకు 20 కొత్త నంబర్లను సృష్టించి సుమారు 25ఎకరాల ఎసైన్డ్ భూమిని కేతిరెడ్డి స్వాధీనం చేసుకున్నారు. కేవలం తన బోటింగ్ సరదా కోసం 400మంది రైతుల నోట్లో మట్టిగొట్టి ధర్మవరం చెరువును చెరబట్టి 2వేల ఎకరాల సాగుభూమిని బీడుగా మార్చారు. చెరువును ఫామ్ హౌస్ లో అంతర్భాగం చేసుకొని విలాసాలకోసం ఉపయోగించుకున్న కేతిరెడ్డి వికృతరూపం తెలియని వారు ఈయన ప్రజాసేవలో తరిస్తున్న నేత అని భావిస్తూ తప్పులో కాలేస్తుంటారు. ఎర్రగుట్టమీద ఉన్న భూములను సైతం అధికారులను లోబర్చుకొని తమ సమీప బంధువుపేరుతో పిత్రార్జితంగా రికార్డులు తారుమారుచేసి వందలకోట్ల విలువైన భూమిని స్వాధీనం చేసుకున్నారు.




## విలాసవంతమైన కార్లు, గుర్రాలతో హల్ చల్!

మహానటుడు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి 2019 ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్ లో ఈయన చూపిన ఆస్తులు కేవలం రూ.5కోట్ల రూపాయలు. ఈరోజు కేతిరెడ్డి ఆస్తులు రూ.500 కోట్ల పైమాటే. కేవలం 40నెలల్లో సమయంలో ఇంత భారీగా కూడబెట్టారంటే ఈయన సెటిల్మెంట్లు, దందాల రేంజి ఏస్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈయన వద్ద 10కోట్ల రూపాయల విలువచేసే విలాసవంతమైన కార్లు ఉన్నాయి. గుర్రపుస్వారీ సరదా కోసం ఒక్కొక్కటి 20లక్షల రూపాయల విలువచేసే 10 జాతిగుర్రాలను ఫాంహౌస్ లో పెంచుతున్నాడు. తాను ఆక్రమించిన చెరువు స్థలం పదెకరాల్లో విలాసవంతమైన భవంతి నిర్మించుకున్నాడు. రైతుల సాగునీటికోసం ఉపయోగించే చెరువు చానళ్లను బంద్ చేసి చెరువులో మినీబోట్లతో షికార్లు చేస్తున్నారు. ఫామ్ హౌస్ లో చేసే కార్యకలాపాలు బయటకు పొక్కకుండా ఉండేందుకు ధర్మవరం చెరువుకట్టూ ఏకంగా ఒక ప్రైవేటు సైన్యాన్నే కేతిరెడ్డి పహారాగా పెట్టుకున్నారు.

కేతిరెడ్డి అక్రమ దందాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతోపాటు గవర్నర్ కు కూడా ఫిర్యాదులు వెళ్లాయి. ఎమ్మెల్యే కేతిరెడ్డి నిజస్వరూపం తెలియని బయటప్రజలు నేటి రాజకీయాల్లో ఆయనో ఆదర్శవంతమైన నేత అని సిఎం జగన్ మాదిరిగా పొరబడుతుంటారు. అయితే నిజం నిప్పులాంటిది. నేడు కాకపోతే రేపు... రేపు కాకపోతే ఎల్లుండయినా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి లాంటి అక్రమార్కుల పాపాలపుట్ట పగలడం ఖాయం. అప్పటివరకు ఈయన అసమాన నటనను ధర్మవరం ప్రజలు చూసి తీరాల్సిందే.

# రాక్షసపాలన నుంచి విముక్తి కలిగించు తల్లీ!

ఉండవల్లి సెంటర్ అయోధ్య ప్రాంగణంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహెూత్సవాలు సందర్భంగా లింగంశెట్టి అసోసియేట్స్ అండ్ కన్సల్టెంట్స్, మారుతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్













# ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన కవి జాషువా

## టీడీపీ జాతీయ కార్యాలయంలో ఘనంగా కవికోకిల గుర్రం జాషువా జయంతి



అమరావతి: సాహిత్యంతో అనునిత్యం సమాజంలోని మూఢాచారాల మీద యుద్ధం చేసిన కవి గుర్రం జాషువా అని టీడీపీ నేతలు అన్నారు. కవికోకిల, నవయుగకవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి టీడీపీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు నేలపై అంతరాల మధ్య సతమతమవుతున్న సమాజాన్ని కవిత్వంతో ప్రశ్నించిన అభ్యుదయ వాది గుర్రం జాషువా. చిన్నతనంలోనే అంటరాని తనాన్ని ఎదుర్కొన్న జాషువ కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడ్డారు. ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారు. ఆకలిని, శోకాన్ని నిర్మూలించాలన్నదే ఆయన ధ్యేయం. అంధ విశ్వాసాలను, మత విద్వేషాలను తీవ్రంగా నిరసించారు. చిత్తశుద్ధి లేని పెత్తం దార్లను, గుత్త స్వాములను నిలదీసి ప్రశ్నించే వారు. ఆస్తి అందరిది కావాలని, కొందరికే పరిమితం కారాదని ఆయన అభిమతమని నేటి సంఘసంస్కర్తలకు జాషువా ఆదర్శ పురుషుడని టీడీపీ నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు టీ.డీ జనార్దన్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు, నక్కా ఆనందబాబు, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, హెచ్ ఆర్డీ చైర్మన్ రామాంజనేయులు, మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### గనులమంత్రే ఇసుక దొంగగా మారారు!

# పుంగనూరులో తిరగబడ్డ జనం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - చిత్తూరు)

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్తూరుజిల్లాలో దొంగచేతికి తాళాలిచ్చారు. పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కీలకమైన గనులశాఖ మంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో ఇసుక, గనుల పరిస్థితి కంచే చేనుమేసిన చందంగా తయారైంది. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పుంగనూరు పట్టణం మేలుపట్ల చెరువులో గత 2 సంవత్సరాల నుండి అక్రమ ఇసుక రవాణా సాగి స్తున్న నేపథ్యంలో సహనం చచ్చిపోయిన స్థానికులు తిరగబడ్డారు. అక్రమంగా ఇసుక తవ్వుతున్న జేసిబీ, ఇసుక ట్రాక్టర్లను బుధవారం నిర్బంధించారు. అధికారులు వివరణ ఇచ్చేదాక వదిలే ప్రసక్తే లేదని స్థానికులు తెగేసి చెప్పారు. పుంగనూరు పట్టణం తమ ఊరి చెరువుకు అధికారిక ఇసుక రీచ్ లేకపోయినా రోజూ వందలాది వాహనాల్లో ఇసుకను తవ్వేసి దర్జాగా తరలిస్తుండటంతో ఇటీవల గ్రామస్థులు కలెక్టర్, ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. అయితే మంత్రి పెద్దిరెడ్డికి సంబంధించిన వ్యవహారం కావడంతో గ్రామస్థుల వినతిని అధికారులు చెత్తబుట్ట దాఖలుచేశారు. దీంతో ఓపిక నశించిన గ్రామస్థులు ఇంటికొకరు చొప్పున తమ ఊరి చెరువుకోసం ధైర్యంగా ముందుకు వచ్చారు. ఇసుక వాహనాలను నిలబెట్టేశారు. గనులశాఖ మంత్రే ఇసుక దొంగగా మారితే జనం ఎవరికిచెప్పు కోవాలి? మంత్రి పెద్దిరెడ్డి దోపిడీ పర్వాన్ని తెలుగు దేశం పార్టీ తీవ్రంగా నిరసిస్తోంది. ఆందోళన చేస్తున్న స్థానికులకు టిడిపి సంఘీభావం ప్రకటిస్తోంది.

### బలుపు మాటలు మానకో అంబటి

#### టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి

రాజమండ్రి:బలుపు మాటలు మనుకోమని మంత్రి అంబటి రాంబాబుకు టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సలహాఇచ్చారు. రాజధాని రైతుల యాత్రపై అంబటి అనుచిత వ్యాఖ్యలకు బుచ్చయ్య చౌదరి కౌంటర్ ఇచ్చారు.

1989లో మొదటిసారి ఎమ్మెల్యే అయిన అంబటి మళ్ళీ సభకు రావడానికి పాతికేళ్ళు పట్టిందన్నారు. రైతుల యాత్రపై బలుపుమాటలు మాన కపోతే మరో 25ఏళ్లు గడిచినా మళ్ళీ చట్టసభకు రాలేవన్నారు. డిక్కీ బలిసిన కోడిలా కూస్తే ఏమీ చెయ్యాలో ప్రజలకు తెలుసని బుచ్చయ్య చౌదరి హెచ్చరించారు.



# దిగజారి వ్యవహరిస్తున్న వైసీపీ నేతలు

#### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి: వైసీపీ నేతలు, కార్యకర్తలు సోషల్ మీడియాలో రోజు రోజుకీ దిగజారి వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, సీబీఐ, ఈడీ కేసులు, కోర్టుల చివాట్లు, అధికార పార్టీ నేతల అవినీతిపై ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక నీతి మాలిన చర్యలకు పాల్పడుతున్నారని బుధవారం ఆయన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు సమాజానికి చేటన్నారు. వైసీపీ నీతిమాలిన చర్యలకు తెలుగు దేశం కార్యకర్తలు, నేతలు ఎవరూ ప్రభావితం కావొద్దని విజ్ఞప్తి చేశారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలను, పతనమైన ఆలోచనలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని హెచ్చరించారు. వైసీపీ నేతలు తమ వైఖరి మార్చుకోకపోతే రాజకీయాల్లో ఉండే అర్హతను సైతం కోల్పోతారని గుర్తు పెట్టుకోవాలన్నారు. తమ వైఫల్యాలను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ప్రజాసమస్యలపై టీడీపీ ప్రజాస్వామ్య పద్ధతిలోనే పోరాడుతుందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# విభజన హామీలను పాతరేసిన జగన్‌రెడ్డి

- రాష్ట్రప్రభుత్వానికి తెలిసే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ
- 32 మంది ఎంపీలున్నా సాధించింది శూన్యం
- టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్



**అమరావతి:** విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ వ్యవహారం మొత్తం రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసే చేస్తున్నామని, గోప్యత ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వం తాజాగా పార్లమెంటులో ప్రకటించిన తర్వాత కూడా వైసీపీ నేతలు కల్లబొల్లి మాటలతో ప్రజల్ని మభ్య బెట్టాలనుకోవడం దుర్మార్గమని రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం ఆయన జూమ్ వీడియో సమావేశం ద్వారా విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న పేరుతో సాధించిన ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేస్తుంటే కళ్లప్పగించి చూస్తున్నారు. దాన్ని సెయిల్‌లో కలపడమా, సొంతంగా ఆదుకోవడమా, రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టడమా లేదా కేంద్ర ప్రభుత్వాన్ని కోరి ఉన్న స్థితిని కొన సాగించడమా అనే ప్రత్యామ్నాయం ఆలోచించకుండా కేంద్రానికి సహకరిస్తున్నారు. మరోవైపు ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకమని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. విశాఖపట్నం రైల్వే జోన్‌కు సంబంధించి వైసీపీ నాయకులు పూటకో మాట చెబుతున్నారు. విభజన హామీలు, ఉమ్మడి రాష్ట్రంలోని సంస్థలు, హక్కులు, ఆస్తుల విభజనపై కేంద్రం చొరవ తీసుకుని రెండు రాష్ట్రాలకు చేయాల్సిన న్యాయం ఇంత వరకు చేయడం లేదు. హెూంశాఖ సమావేశాలు కూడా జరిగాయి. ఫలితం శూన్యం. హెూంశాఖ 14 అంశాలపై చర్చలు జరిపింది. ఏపీకి సంబంధించిన అధికారులు స్పష్టతఇచ్చారా? లేదా?. జగన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్దేశం ఏంటి? దానికి జగన్‌రెడ్డి సమాధానం చెప్పే పరిస్థితుల్లో లేరు.

## విభజన హామీలపై ప్రశ్నించాను

టీడీపీ తరుపున రాజ్యసభ వేదికగా నేను విభజన హామీల గురించి అనేక ప్రశ్నలు లేవనెత్తాను. విభజన హామీల అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఏం చేశారని ప్రశ్నించడం జరిగింది. ఆ ప్రశ్నలకు వచ్చిన సమాధానం మెజార్టీ సమస్యలలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యంతో చేసే ప్రాజెక్టులకి సబంధించి ఏపీ వాటా చెల్లించడం లేదు. అందువల్ల ప్రాజెక్టులలో పురోగతి లేదు. 7 ప్రాజెక్టులకి సబంధించి రాష్ట్ర ప్రభుత్వం కనీసం డిపాజిట్ చేయలేదు. ఇండస్ట్రియల్ కారిడార్, నేషనల్ హైవే, రోడ్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జ్, ఇతర రోడ్ల ప్రాజెక్ట్‌లకు సంబంధించి భూసేకరణలో పురోగతి లేదు. రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి శ్రద్ధ చూపించక పోవడంతో అడుగు ముందుకు వేయలేకపోతున్నాం అని కేంద్ర ప్రభుత్వం రాత పూర్వకంగా సమాధానం ఇచ్చింది. చంద్రబాబు హయాంలో అనేక విద్యాసంస్థలను తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నా, లేకున్నా పోరాడి విభజన హక్కుల్ని సాధించుకున్నాం. విశాఖ రైల్వేజోన్ విషయంలో కేంద్ర వైఖరిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించలేకపోతుంది? సుస్థిరమైన అమరావతి రాజధానిని మూడు రాజధానుల పేరుతో అస్థిరపరిచారు. జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న పుడు ప్రత్యేక హెూదా ఏపీకి సంజీవని అన్నారు. 25 ఎంపీలిస్తే కేంద్రం మెడలు వంచి హెూదా సాధిస్తామన్నారు. నేడు 31 మంది ఎంపీలున్నా రాష్ట్ర ప్రయోజనాలను ఎందుకు కాపాడలేకపోతున్నారు? హెూదా కోసం ఎంపీలు రాజీనామా చేయాలని నాడు జగన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. మాకు రాజకీయంగా నష్టమైనా రాష్ట్రం కోసం కేంద్రం నుంచి భయటకు వచ్చి పోరాడాం. కానీ నేడు ఏం చేస్తున్నారు? కేంద్రం మెడలు వంచుతామన్న వారే మెడలు వంచుతున్నారు.

## కేంద్ర నిధుల్లో తగ్గిన వాటాలు

ప్రత్యేకహెూదా, రైల్వేజోన్, విభజన హామీలు, వెనకబడిన జిల్లాల నిధులు రావడం లేదు. రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే నిధుల్లో వాటాలు తగ్గిపోయాయి. ఏపీకి డబ్బులు ఇస్తామంటే తీసుకోవడం లేదు. కేంద్ర పథకాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లిప్తంగా ఉందని కేంద్ర మంత్రి నారాయణస్వామి అన్నారు. 7 వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ గురించి ఎందుకు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. షెడ్యూల్ 9, 10 ఆస్తులకు సంబంధించి రూ. లక్షా 92వేల కోట్లు పెండింగులో ఉన్నాయి. 11వ షెడ్యూల్ ప్రకారం నదీ యాజమాన్య మండలి ఏమైందో తెలియదు? ఢిల్లీలో ఆస్తుల విభజన ఇంకా తేలలేదు. పన్నులు విధించే విషయంలో వ్యత్యాసాలు ఇంకా కొలిక్కి రాలేదు. రాష్ట్రానికి రూ.3,820కోట్లు నష్టాన్ని పట్టించుకోవడం లేదు. విద్యుత్ బకాయిలను కోరడం లేదు. వాటన్నింటిపై రాష్ట్ర ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది? ఫైనాన్స్ మీటింగ్‌లో 11 క్వొరీలు వేస్తే వాటికి సమాధానం చెప్పకుండా బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బయటకు వచ్చి పచ్చి అబద్దాలు చెప్పారు. మేము అధికారంలో ఉన్నంత కాలం ఏం జరిగిందో, ఏం చేశామో ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాం. కానీ, మీరు చేస్తున్నదేంటో, జరుగుతున్నదేంటో ప్రజలకు తెలియకుండ చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టులో 71 శాతం పనులు పూర్తి చేస్తే, జగన్‌రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు.

## కేసుల భయంతో ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకుంటారు

రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినప్పుడు కిమ్మనకుండా కూర్చున్నవారు, వివేకానందరెడ్డి హత్య, ఈడీ, సీబీఐ కేసుల్లో కదలికలు వచ్చినప్పుడు హడావుడిగా ఢిల్లీ వెళ్లి కాళ్లు పట్టుకుంటున్నారు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు లక్షల కోట్లు అక్రమార్జన చేశారు. కాబట్టే అన్ని సీబీఐ, ఈడీ కేసుల్లో ఏ-1గా ఉన్నారు. ఈ రోజు కూడా సీబీఐ, ఈడీ అంటే వణుకుతున్నారు. అధికారాన్ని, డబ్బు బలాన్ని అడ్డం పెట్టుకుని కేసుల విచారణ ముందుకు సాగకుండా డిశార్జ్ పిటిషన్లతో అడ్డుకుంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాకుండా తన కేసుల మాఫీ కోసమే ప్రధాన మంత్రి, కేంద్ర హెూం మంత్రులను కలుస్తున్నారు.

తెలంగాణ ముఖ్యమంత్రితో మీరు సోదరభావంతో వెలుగొందారు. కేసీఆర్ ఇప్పుడు తెలంగాణలో ఎకరం అమ్ముకుంటే ఏపీలో నాలుగు ఎకరాలు కొనుక్కోవచ్చని అంటుంటే మీకు సిగ్గుగా అనిపించడం లేదా? ప్రజల జీవితాలు అస్తవ్యస్థమయ్యాయని, వలసలు పెరుగుతున్నాయని పొరుగు రాష్ట్ర నేతలు ఏపీని ఉద్దేశించి వ్యాఖ్యానిస్తుంటే వినిపించడం లేదా? రాజధాని రైతులు చేసే పాదయాత్రను దండయాత్రగా చిత్రీకరిస్తున్నారు. అసెంబ్లీ వేదికగా ఉత్తరాంధ్ర మంత్రులు ప్రాంతాల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నారు. చిత్తశుద్ధి ఉంటే విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపండి.

## పాలనలో లోపించిన పారదర్శకత

ఆర్థిక పరిస్థితి బాగోలేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి చెబుతారు? అంతా బాగుందని జగన్మోహన్‌రెడ్డి చెబుతారు. పాలనలో పారదర్శకత లోపించింది. జీవోలను ఆన్‌లైన్‌లో ఉంచరు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులతో ఏం మాట్లాడారో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారు. అప్పులు, ఆదాయాలు, ఖర్చుల లెక్కలు బయట పెట్టేందుకు వణుకుతున్నారు. జగన్ సొంత జిల్లాలో ఏర్పాటు చేస్తానన్న కడప స్టీల్ ప్లాంట్ పత్తా లేదు. సొంత నియోజకవర్గంలో బస్టాండ్ గ్రాఫిక్స్ దాటి ముందుకు వెళ్లలేదు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన హామీలు అమలు కోసం కేంద్రంతో పోరాడితే తెలుగుదేశం పార్టీ కూడా మద్దతిస్తుంది. గొంతెత్తిన వారి గొంతు నులిమి జైళ్లలో పెట్టడంతో మీ పాలన ఏంటో అర్థమైపోయిందని కనకమేడల రవీంద్రకుమార్ మండిపడ్డారు.

## బలుపుకు బ్రాండ్ అంబాసిడర్ అంబటి

**టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు**

**అమరావతి:** ఒంటి బలుపుకు బ్రాండ్ అంబాసిడర్ నువ్వు అంబటి అని మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు ఫైర్ అయ్యారు. సంజన నుంచి సుకన్య వరకు అరగంటలో పంపేస్తా అంటూ ఒళ్ళు బలిసి నువ్వు మాట్లాడిన మాటలు మర్చిపోతే ఎలా కాంబాబు అని బుధవారం ఎంఎస్ రాజు ట్వీట్ చేశారు.



# గనులను దోచేస్తున్న వైసీపీ దొంగలు

- ◆ఓబులాపురం ఖనిజం కడప స్టీల్ ప్లాంటుకు తరలించాలి
- ◆ ఓబులాపురంలో ఖనిజ దోపిడీని అడ్డుకుంటాం
- ◆ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు

అమరావతి: ఓబులాపురం గనుల నుంచి సామాన్యుల ఆస్తుల వరకు అన్నిటిని వైసీపీ దొంగలు దోచేస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... రాష్ట్రంలోని సహజ వనరులను వైసీపీ నాయకులు దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. మూడున్నరేళ్లుగా యథేచ్ఛగా ఈతంతు సాగుతోంది. స్వయంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రానైట్, రాయలసీమలో విలువైన ఖనిజాలను కబ్జా చేస్తున్నారు. చిన్న యువ పారిశ్రామికవేత్తలు ఆ రంగంలోకి అడుగుపెట్టే ఆలోచనలని, ఆశలని వమ్ముచేస్తున్నారు. గనులన్నింటిని వాళ్ల కబ్జాలోకి తీసుకుంటున్నారు. అర్హులైనవారు దరఖాస్తు చేసినా గనులు దక్కే అవకాశం లేకుండా చేస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ చూస్తే అనంతపురం జిల్లా సరిహద్దులో, బళ్లారి సమీపంలో ఉండే ఓబులాపురం గ్రామ సరిహద్దులో హెచ్ సిద్ధాపురం తాండదగ్గర 25 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న ఐరన్ ఓర్ మైనింగ్ ప్రాంతాన్ని ఏపీ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌కు దారాధత్తం చేశారు. ఇది ప్రభుత్వ రంగ సంస్థ. కడప స్టీల్ ప్లాంటుకు ఈ ఇనుప ఖనిజాన్ని తరలిస్తే కడప స్టీల్ ప్లాంటు పేరుతోనే క్యాపిటల్ మైనింగ్ఇచ్చే పరిస్థితి ఉంటుంది.



కానీ,ఏపీ ఎండీసీ ద్వారా తెలంగాణకు చెందిన మరో ప్రైవేటు వ్యక్తికి దారాధత్తం చేశారు. ఏఎంఆర్ కంపెనీకి చెందిన ఓ బడా కాంట్రాక్టర్‌కు దారధత్తం చేస్తూ ఇప్పటికే అగ్రిమెంటు చేసుకున్నారు. 75శాతం అక్కడ లభించే ఖనిజాన్ని కడప స్టీల్ ప్లాంటుకి ఇవ్వాలనే నిబంధనని పెట్టారు. కానీ, దానిని పర్యవేక్షించేవారే కరువయ్యారు. వైసీపీ నాయకులు ఇప్పటికే ఇసుక, మట్టిని వదలకుండా యథేచ్ఛగా దోచుకుంటున్నారు. ఈ దోపిడి వారికి రాజమార్గం అయింది.

### మైనింగ్ దోపిడీకి అడ్డేలేదు

ఓబులాపురం మైనింగ్ ప్రాంతంలో జరగబోయే మైనింగ్ దోపిడీని ఎవరూ అడ్డుకోలేకపోతున్నారు. ఇందులో స్వయంగా మంత్రి హస్తం ఉందనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. మంత్రి పరోక్ష భాగస్వామ్యంతోనే ఇదంతాజరుగుతోందని సమాచారం అందుతోంది. గతంలో ఓబులాపురంలో జరిగిన మైనింగ్ దోపిడికి ఇది పార్ట్ - 2. ఏపీ ఎండీసీ ద్వారా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. ప్రైవేటు వ్యక్తుల ద్వారా తవ్వకాలు జరుగుతున్నాయి. వాళ్ల అజమాయిషిలోనే గనుల నిర్వహణ ఉంది. పర్యవేక్షణ ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నాం. క్యాప్టివ్ మైనింగ్ కింద ఎందుకు కడప స్టీల్ ప్లాంటుకు ఇవ్వడం లేదు. ఈ రకంగా దొంగదారుల్లో, దొడ్డిదారుల్లో మరో దోపిడికి తెరతీశారు. మేం గతంలో లేవనెత్తిన అనుమానాలను తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ బలపరుస్తోంది. ఓబులాపురంలో మరోసారి ఇనుప ఖనిజం దోపిడికి కుట్ర జరుగుతోంది. ఈ దోపిడీని అడ్డుకోవడానికి స్థానికి ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలు చేస్తాం. ఓబులాపురం మైనింగ్ కంపెనీ దగ్గర సీబీఐ సీజ్ చేసిన ఇనుప ఖనిజాన్ని జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత దొంగతనంగా విక్రయించారని ఒకవ్యక్తి ఫిర్యాదుచేశారు.ఇందులో రాయదుర్గం శాసనసభ్యుడు కాపు రామచంద్రారెడ్డి పాత్ర ఉంది. ఆయన ఆధ్వర్యంలోనే ఇదంతా జరుగుతోంది. ఇది మామూలు వ్యక్తులవల్ల కాదు. అధికారంలో ఉన్న వారికి మాత్రమే సాధ్యం.దీనిపై కేసు నమోదు చేయాలని అక్కడున్న మేజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

### సహజవనరులు దోచుకోవడం వైసీపీకి షరా మామూలే

కుంభకోణాలు, సహజ వనరులను దోచుకోవడం, ప్రజల ఆస్తులను కబ్జా చేయడం వైసీపీ నాయకులకు షరా మామూలైపోయింది. రోజుకో దోపిడి వెలుగులోకి వస్తోంది. ఇప్పటికైనా ఓబులాపురం ఖనిజాన్ని కడప స్టీల్ ప్లాంటుకే తరలించాలని కాల్వ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో విష జ్వరాల విజృంభిస్తున్నా చర్యలు శూన్యం

**దోమల నివారణలో ప్రభుత్వం వైఫల్యం ◆ టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్**



అమరావతి: రాష్ట్రమంతటా విషజ్వరాల విజృంభణతో సకాలంలో వైద్యం అందక అమాయక ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నారని టీడీపీ శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లేందుకు బుధవారం ఆయనకు ఒక బహిరంగ లేఖ రాశారు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు సరైనరీతిలో లేవన్నారు. గుంతల రోడ్లలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు స్వైర విహారం చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ చూసినా మలేరియా, చికెన్ గున్యా కేసులు పెరిగిపోతున్నాయ న్నారు. మన్యంలో మరణాలు పెరిగాయని, జిల్లా ఆస్పత్రుల్లో రోగులకు వైద్యం అందడంలేదని వివరించారు.

### దోమలను చంపలేని స్థితిలో ప్రభుత్వం

కనీసం దోమలను కూడా చంపలేని స్థితిలో ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుగా ఉందన్నారు. నాడు-నేడు కింద వైద్య రంగంలో విప్లవం తీసుకొస్తున్నామని చెప్పి, వేల కోట్లు వెచ్చించి మెడికల్ కాలేజీలు పెడుతున్నామని అసెంబ్లీలో మాటల కోటలు కడితే ప్రజారోగ్యం బాగున్నట్లేనా ముఖ్యమంత్రిగారు అని ప్రశ్నించారు. జ్వరానికి గోలీబిళ్లలు ఇవ్వలేని ప్రభుత్వాస్పత్రులు ఎందుకు అని అడిగారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అంటువ్యాధులు ప్రబలకుండా ముందే చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. దోమలపై దండయాత్ర పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విషజ్వరాలకు అడ్డుకట్ట వేసినట్లు తెలిపారు. కానీ, నేడు ఆ పరిస్థితి లేదని, ప్రజల ప్రాణాలంటే ప్రభుత్వానికి ఎందుకంత చులకన అని ప్రశ్నించారు.

### పంచాయతీల నిధులు దారి మళ్లించడంతో అటకెక్కిన అభివృద్ధి

గ్రామాల్లో, ఏజెన్సీ ఏరియాల్లో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. విష జ్వరాల పీడితులు మంచాలకే అతుక్కుపోయినట్లు తెలిపారు. గోదావరి వరద ప్రభావిత ఏజెన్సీల్లోని వసతి గృహాల్లోనైతే పరిస్థితి దారుణంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు విష జ్వరాలకు అన్యాయంగా బలైపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులను దారి మళ్లించేయడంతో గ్రామాల్లో అభివృద్ధి అటకెక్కిందన్నారు. పారిశుద్ధ్య పనుల్లేవని, మొన్నటి వర్షాలకు రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, గుంతల రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది అంటువ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు.

### ప్రభుత్వాసుపత్రుల్లో అందని వైద్యం

రోగులకు ప్రభుత్వాస్పత్రుల్లో కనీస వైద్యం అందడం లేదని, పీహెచ్ సీలు, సీహెచ్ సీలు, ఏరియా ఆస్పత్రుల్లో కనీస వసతులు లేక రోగులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పారాసిట్మాల్, డోలో కూడా అందుబాటులో ఉండని పరిస్థితన్నారు. అంటువ్యాధుల నిర్ధారణకు చేసే ఎలిసా పరీక్ష కూడా సరిగా చేయడంలేదంటే ఇంతకంటే దారుణం ఏముందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, వైద్యశాఖ నిర్లక్ష్యం వీడి అంటువ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలకులు ప్రగల్భాలు పక్కనపెట్టి ప్రజల ప్రాణాల రక్షణపై దృష్టి పెట్టాలని అనగాని సత్యప్రసాద్ హితవుపలికారు.

# జగన్ ఒక్క ఛాన్సే లాస్ట్ ఛాన్స్!

## సభ్యత్వ నమోదులో 2వ స్థానంలో మంగళగిరి ◆ టీడీపీ మంగళగిరి నియోజకవర్గ సమావేశం






మంగళగిరి: జగన్ ఒక్క ఛాన్సే లాస్ట్ ఛాన్స్ అని తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య చెప్పారు. ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. మంగళగిరి పట్టణంలోని ఈద్గా ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జరిగిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ సభ్యత్వ నమోదులో మంగళగిరి నియోజకవర్గం రాష్ట్రంలోనే రెండవ స్థానంలో కొనసాగడంపై హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. బూత్ కన్వీనర్లు ఓటరు లిస్టులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. జగన్ పాలనలో నలిగిపోతున్న ప్రజలకు న్యాయంజరిగేలా, మద్దతిచ్చేలా గ్రామ స్థాయిలో పోరాటం చేయాలని సూచించారు. రాష్ట్ర టీడీపీ నాయకత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించిన బాదుడే బాదుడు కార్యక్రమం మరింత వేగవంతంగా నిర్వహించాలని అబద్దయ్య కోరారు. రాష్ట్రంలో వైసీపీ పాలనతో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ఒక్క చాన్స్ అనే నినాదంతో వచ్చిన సీఎం జగన్‌రెడ్డికి ఇదే చివరి చాన్స్ అన్నారు. జగన్‌రెడ్డి తన అసమర్ధ, స్వార్ధపూరిత విధానాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దెబ్బతీశారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాలతో చేతి వృత్తులవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ ఓడిపోయినా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో వుంటూ,సొంత ఖర్చులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని వివరించారు.రైతుల సమస్యలు,నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సంక్షేమ పథకాలలో కోత, ప్రజలకు వివరించి క్షేత్రస్థాయి పోరాటాలు చెయ్యాలన్ని సూచించారు.

## దళితులపై దమనకాండ

దళితుల సంక్షేమాన్ని విస్మరించి, వాళ్ళని ఓటు బ్యాంకుగా వాడుకుని జగన్ సర్కార్ వారిపైనే దమనకాండ కొనసాగిస్తోందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన దళితుల 27 పథకాలు రద్దు చేసిన ఘనత జగన్ రెడ్డిదేనని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వాన్ని మైనారిటీలు ఛీదరించుకుంటున్నారని, మూడేళ్లుగా దుల్హన్ పథకాన్ని మూలనబెట్టారని ధ్వజమెత్తారు. ఆడపిల్లల పెళ్లిల్లు తల్లిదండ్రులకు భారం కాకూడదన్న ఉద్దేశంతోనే దుల్హన్ పథకాన్ని దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా చంద్రబాబు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి తన మేనిఫెస్టోను ఖురాన్, బైబుల్, భగవద్గీతలాగా భావిస్తానని పాదయాత్రలో చెప్పారని, నేడు ఆ మూడు పవిత్ర గ్రంథాలను అవమానించేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో సామాన్యుడు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. పెట్రోల్, కరెంట్, డీజిల్, గ్యాస్ ధరలపై ప్రతిపక్షంలో ఉన్నపుడు బాదుడే బాదుడు అని మాట్లాడిన జగన్ ఇప్పుడు ఇష్టారాజ్యంగా పెంచేశారని మండిపడ్డారు.

టీడీపీ హయాంలో ఇసుక ఉచితంగా ఇస్తే. జగన్‌సర్కార్‌లో రూ.లక్ష ఇస్తేనేగానీ లారీ ఇసుక దొరికే పరిస్థితి లేదన్నారు. ఎన్టీఆర్ సమ యంలో పక్కా ఇళ్లు నిర్మిస్తే, దానికి వన్‌టైమ్ సెటిల్ మెంట్ పేరుతో రూ.10 వేలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. బాదుడే బాదుడు చేస్తున్న జగన్‌రెడ్డిని తిరిగి బాది 'క్విట్ జగన్ సేవ్ ఆంధ్రప్రదేశ్, బ్రింగ్ బాబు' నినాదంతో చంద్రబాబును తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యలు, పార్టీ సంస్థాగత నిర్మాణం, పార్టీ సభ్యత్వ నమోదు అంశాలపై సమావేశంలో చర్చించారు.

టీడీపీ ప్రోగ్రామ్ కమిటీ రాష్ట్ర చైర్మన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, గుంటూరు పార్లమెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెనాలి శ్రావణ్ కుమార్, పోతినేని శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ పరిశీలకులు కొండపల్లి అప్పలనాయుడు, నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ పరిశీలకులు మమ్మిడి సత్యన్నారాయణ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పార్టీ మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ మండల అధ్యక్షులు తోట పార్ధసారథి, దుగ్గిరాల మండల అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# అరాచక ప్రభుత్వంపై విసిగిపోయిన ప్రజలు

- అన్నివర్గాల ప్రజలను ఇబ్బందుల పాల్జేస్తున్నారు
- సమస్యలు పక్కదారి పట్టించేందుకే.. ఎన్టీఆర్ పేరు మార్పు
- ప్రభుత్వాన్నే మార్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- కుణుతూరులో బాదుడేబాదుడు కార్యక్రమానికి ప్రజలు నుంచి భారీ స్పందన
- సీనియర్ నేతలు పరిటాల సునీత, శ్రీరామ్, పార్థసారధి, కందికుంట ప్రసాద్ హాజరు





ధర్మవరం: అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అరాచక పాలన సాగిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం కుణుతూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పరిటాల శ్రీరామ్‌తో పాటు మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యేలు బికె పార్థసారధి, కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన టీడీపీ నాయకులకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంట వద్ద శ్రీరామ్, సునీతను స్థానికులు ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, ఛార్జీలు, ధరల పెంపుపై ప్రజలతో ఆరా తీశారు. ధరల పెరుగుదలపై జనం ఆవేదన, ఆగ్రహం వ్యక్తంచేశారు.

**ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత: మాజీ మంత్రి పరిటాల సునీత**

వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో ప్రజల తమ సమస్యలు చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ధరలు భారీగా పెరిగిపోయి సామాన్యులు బతకలేని పరిస్థితి వచ్చిందన్నారు. అలాగే ధర్మవరం ప్రాంతంలో ఇబ్బంది పడుతున్న టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు శ్రీరామ్ అండగా ఉంటారని సునీత భరోసా ఇచ్చారు.

**ప్రభుత్వంపై అన్ని వర్గాలు విసిగిపోయాయి: శ్రీరామ్**

వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూల్చివేతలు, ప్రజలను ఇబ్బంది పెట్టడమే కనిపిస్తోందని యువనేత పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పక్కదారి పట్టించేందుకు కొత్త అంశాలను తెరపైకి తేవడం, కొన్ని వ్యాఖ్యలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రంలో కొన్ని అంశాలను పక్కదారి పట్టించేందుకే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు అని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చేయకుండా రంగులు మార్చేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని.. ఇలాగే ఉంటే ప్రభుత్వ రంగు మార్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోవైపు ధర్మవరం ప్రాంతంలో అధికార పార్టీ అరాచకాలు చెప్పుకోలేక చాలా మంది భయపడుతున్నారన్నారు. మరూరు మార్గంలో ఆస్తులు కాజేసిన అంశం గురించి కూడా శ్రీరామ్ ప్రధానంగా ప్రస్తావించారు. ఆ వర్గం ఈ వర్గం అని తేడా లేకుండా అందరూ ఇబ్బందులు పడుతున్నారని.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని శ్రీరామ్ అన్నారు.

**ఎన్టీఆర్ పేరు మార్పు తెలుగు ప్రజలను అవమానించడమే: మాజీ ఎమ్మెల్యే పార్థసారధి**

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు అంత హడావుడిగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని మాజీ ఎమ్మెల్యే పార్థసారధి ప్రశ్నించారు. ఒక యుగ పురుషుని పేరు మార్చడం వలన ప్రజలు బాధపడుతున్నారన్నారు. అనంతపురం జిల్లాకు ఈ ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. గత ప్రభుత్వంలో కియా పరిశ్రమ వస్తే అది తమ ఘనతే అని చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో పేదల నుంచి వేల ఎకరాలు భూములు సేకరించి.. దాని ద్వారా రుణాలు పొందడం.. మళ్లీ ఎగ్గొట్టడం చేస్తున్నారని ఆరోపించారు. ఇదంతా సీఎం జగన్ బినామీలే చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే రైతుల భూములు రైతులకు వెనక్కు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రజల జీవితాలను నరకంగా మార్చిన జగన్‌రెడ్డి

**బాదుడే బాదుడులో బాపట్ల ఇన్‌ఛార్జ్ నరేంద్రవర్మ**

బాపట్ల: బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పోతనకట్టవానిపాలెం గ్రామంలో బుధవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాపట్ల ఇన్‌ఛార్జ్ నరేంద్రవర్మ ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరి స్తూ కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అసత్య ప్రచారాలు, అబద్ధపు హామీలతో ఒక్క చాన్స్ అంటూ ప్రజలను మభ్యపెట్టి వైసీపీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రజలపై వరుస భారాలు వేస్తూ వారి జీవితాలను నరకంగా మార్చారని దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు దౌర్జన్యాలు, దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అరాచక పాలన అందిస్తున్నారు. అసలే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలపై మరింత భారం మోపుతూ విద్యుత్, బస్ ఛార్జీలు పెంచి వారి నడ్డివిరిచే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల మరియు పోతనకట్టవారిపాలెం గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ పేరుకు కళంకం తెచ్చే వ్యక్తులు చరిత్ర హీనులే!

- గన్ని కృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు
- ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఉచిత కంటి- పంటి వైద్య శిబిరం
- అవసరమైన వారికి జిఎస్ఎల్ ఆసుపత్రిలో ఉచిత శస్త్ర చికిత్సలు



రాజమహేంద్రవరం: తెలుగుజాతికి ఖ్యాతి తెచ్చి, ఔన్నత్యాన్ని పెంపొందించిన నందమూరి తారకరామారావు కీర్తికి కళంకం తెచ్చేలా కొంతమంది వ్యవహరించడం దురదృష్టకరమని గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ ఆధ్వర్యంలో లాలాచెరువు రోడ్డులో ఉన్న శ్రీ గౌతమీ జీవ కారుణ్య సంఘంలో వృద్ధులకు ఉచిత కంటి- పంటి వైద్య శిబిరం నిర్వహించారు. జికె స్పందన చారిటబుల్ ట్రస్ట్- జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమం జరిగింది. జిఎస్ఎల్ నుంచి దంత, నేత్ర వైద్యులు వచ్చి జీవ కారుణ్య సంఘంలో ఉన్న వృద్ధులకు పరీక్షలు నిర్వహించారు. పంటి- కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సలు గాని, ఇతర మెరుగైన వైద్య సేవలు గాని జిఎస్ఎల్ ఆసుపత్రిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని గన్నికృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించారు. జీవకారుణ్య సంఘంలో ఉన్న వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వృద్ధులకు గన్నికృష్ణ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని నీతివంతమైన పాలన అందించిన నందమూరి తారకరామారావు పేరును ఆరోగ్య వర్సిటీకి తొలగించడం చాలా బాధాకరమని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని గన్ని కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మే 28న ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఏడాది పాటు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించి ప్రతి నెల 28వ తేదీన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. తాను రెండు నెలలు అమెరికా పర్యటనలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని కొనసాగించారని పేర్కొన్నారు. ఈనెల కార్యక్రమంలో భాగంగా జీవకారుణ్య సంఘంలో ఉన్న వృద్ధులకు కంటి-పంటి వైద్య పరీక్షలు చేయించి వారికి మందులు పంపిణీ చేయాలని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయించాలని సంకల్పించామన్నారు. జిఎస్ఎల్ మెడికల్ కళాశాల సహకారంతో, జి కె స్పందన చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. వైద్యశిబిరం అంటే పరీక్షలు చేసి మందులు ఇచ్చి ముగించేయడం కాకుండా అవసరమైన వారికి తదుపరి చికిత్స అందించేందుకు వారి వివరాలు సేకరించి మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. గతంలో తాము చేపట్టిన వైద్య శిబిరాలను కూడా ఆ విధంగా కొనసాగించి లక్షలాది రూపాయలతో శస్త్ర చికిత్సలు నిర్వహించామన్నారు. త్వరలో రాజమహేంద్రవరంలో ఒక భారీ మెడికల్ క్యాంపు నిర్వహించాలని సన్నాహాలు చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, మాజీ ఫ్లోర్ లీడర్ వర్రే శ్రీనివాసరావు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ, మాజీ కార్పొరేటర్లు కోసూరి చండీప్రియ,కప్పల వెలుగు కుమారి, యిన్నమూరి రాంబాబు, పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకిరామయ్య, బెజవాడ వెంకటస్వామి,బుడ్డిగ రాధా,మజ్జి శ్రీనివాస్, పితాని కుటుంబరావు, నల్లం శ్రీను,మరుకుర్తి రవియాదవ్, బెజవాడ వెంకటస్వామి, హరిబెనర్జీ, అరిగెల బాబూ నాగేంద్ర ప్రసాద్,జక్కంపూడి అర్జున్, విశ్వనాధరాజు, రాయి అప్పన్న,కెవి శ్రీనివాస్,సింహాద్రి కోటిలింగేశ్వర రావు, నల్లం శ్రీను, కవులూరి వెంకట్రావు,సింహాద్రి సతీష్, జి.కొండబాబు, ఎండి అహ్మదున్నీసా, కంచి పాటి గోవింద్, గాడి శ్రీను, వానపల్లి శ్రీనివాసరావు, గండేబత్తుల రామకృష్ణ, సూరంపూడి అప్పాజీ, పసుపులేటి బాబి, ఆర్వి సత్యనారాయణ, అండలూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన బీసీ నేతలు

మంగళగిరి: దుగ్గిరాల మండలం పేరుకలపూడి గ్రామానికి చెందిన, వైయస్సార్సీపి బీసీ నాయకులు, మాజీ పంచాయతీ బోర్డు మెంబర్ బుధవారం మధ్యాహ్నం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని వారి స్వగృహంలో కలిసి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. పంచాయతీ నిధులను సైతం, తమ ఖజానాకు మళ్ళించుకుంటూ గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. వైసీపీ పాలనలో ప్రకటనలకు, ప్రచారాలకు మాత్రమే పరిమితమైన బీసీ సంక్షేమం, తెలుగుదేశం పార్టీ పాలనతోనే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని బీసీ నాయకులు గోళ్ళ శ్రీనివాసరావు తెలిపారు. ఉండవల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

టీడీపీలో చేరిన పేరుకలపూడి గ్రామ వైసీపీ నేత గోళ్ళ శ్రీనివాసరావు




## జాతీయం
## NATIONAL NEWS

# పీఎఫ్ఐని నిషేధించిన కేంద్రం

## గంటల వ్యవధిలోనే పీఎఫ్ఐ రద్దు



న్యూఢిల్లీ: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నందున పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పీఎఫ్ఐ), దాని అనుబంధ సంస్థలు రిహాబ్ ఇండియా ఫౌండే షన్(ఆర్ఐఎఫ్), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండి యాలపై ఐదేళ్ల పాటు నిషేధం విధిస్తూ కేంద్ర హోం శాఖ బుధవారం ఉదయం ఉత్తర్వులు జారీచేసింది. యూఏ పీఏ చట్టం కింద కేంద్రం ఈ చర్యలు తీసుకుంది. ఈ ఉత్తర్వులు వెలువడిన గంటల వ్యవధిలోనే పీఎఫ్ఐని రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.అబ్దుల్ సత్తార్ ప్రకటించారు. హోం మంత్రిత్వ శాఖ నిషేధిస్తూ నోటిఫికేషన్ జారీ చేయడంతో సంస్థ ను రద్దు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. "దేశంలోని చట్టాలను గౌరవించే పౌరులుగా, మేము హోం మంత్రిత్వశాఖ నిర్ణయాన్ని అంగీ కరిస్తున్నాం" అని పేర్కొన్నారు.

పీఎఫ్ఐ గత మూడు దశాబ్దాలుగా సమా జంలోని అణగారిన, అట్టడుగు వర్గాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సాధికారత కోసం స్పష్టమైన దృష్టితో పని చేస్తోందని తెలిపారు. కానీ, హోం మంత్రిత్వశాఖ నిర్ణయాన్ని అంగీకరిస్తూ పాపులర్ ఫ్రంట్ఆఫ్ ఇండియాను రద్దు చేసినట్లు తెలిపారు. ఈ ప్రకటన వెలువడినప్పటి నుంచి పీఎఫ్ఐ సభ్యు లందరూతమ కార్యకలాపాలను నిలిపివేయాలని అభ్య ర్థించారు. కాగా, ఉత్త రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక ప్రభుత్వాల నుంచి వచ్చిన విజ్ఞా పనల మేరకే పీఎఫ్ఐపై నిషేధం విధించినట్లు సమా చారం. గతవారం రోజుల్లో జరిగిన దాడుల్లో దేశ వ్యాప్తంగా పీఎఫ్ఐతో సంబంధాలున్నాయన్న ఆరో పణలపై దాదాపు 270మంది అరెస్టు లేదా అదుపు లోకి తీసుకున్నారు.

## ఏఐసీసీ అధ్యక్షుడిగా దిగ్విజయ్ సింగ్‌కు అవకాశం



న్యూఢిల్లీ: ఏఐసీసీ అధ్యక్షుడిగా ఆపార్టీ సీని యర్ నేత దిగ్విజయ్ సింగ్ ని ఏకగ్రీవం చేసే అవకా శం ఉంది. దిగ్విజయ్ సింగ్ బుధవారం రాత్రికి ఢిల్లీ చేరుకుని గురువారం అధ్యక్ష పదవికి నామినేషన్ వేస్తారని పార్టీవర్గాల సమాచారం.

జైపూర్‌లో జరుగుతున్న సంఘటనల నేపథ్యం లో రాజస్థాన్ ముఖ్య మంత్రి అశోక్ గెహ్లాట్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడంపై కాంగ్రెస్ నాయకత్వం ఆసక్తి చూపడం లేదు. దాంతో దిగ్విజయ్ సింగ్ తెరపైకి వచ్చారు. గాంధీ కుటుం బానికి అత్యంత నమ్మకస్తుడైన దిగ్వి జయ్ సింగ్‌కు పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. మధ్యప్రదేశ్ సీఎంగా కూడా ఆయనకు పాలనానుభవం ఉంది. పలు రాష్ట్రాలకు పార్టీ ఇన్చా ర్జ్‌గా ఉన్నందున ఆయనకు దేశవ్యాప్తంగా పరిచ యాలు బాగా ఉన్నాయి. కాగా, ఎంపీ శశి థరూర్ తాను అధ్యక్ష పదవికి పోటీ చేస్తానని, నామినేషన్ల ముగింపురోజు ఈనెల 30న తన నామినేషన్ దాఖ లు చేస్తానని ప్రకటించారు.

# సీడీఎస్‌గా అనిల్ చౌహాన్ నియామకం

న్యూఢిల్లీ: చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్)గా లెఫ్టినెంట్ జనరల్(రిటైర్డ్) అనిల్ చౌహాన్ నియమితు లయ్యారు. ఈ మేరకు రక్షణశాఖ బుధవారం ఉత్తర్వు లు జారీచేసింది. అనిల్ చౌహాన్ ప్రభుత్వ కార్యదర్శి గా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలటరీ ఆఫైర్స్ సైతం చూసు కుంటారని, ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ సీడీఎస్‌గా కొనసాగుతారని రక్షణ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.



2021 డిసెంబరు 8న తమిళనాడులో జరి గిన ఆర్మీ హెలికాప్టర్ ప్రమాదంలో అప్పటి సీడీఎస్ జనరల్ బిపిన్ రావత్ మృతి చెందడంతో ఈ పదవి ఖాళీ అయింది. లెఫ్టినెంట్ జనరల్ చౌహాన్ సుమారు 40 ఏళ్ల సర్వీసులో అనేక కీలక బాధ్యతలు నిర్వహిం చారు. కమాండ్, స్టాఫ్, ఇన్‌స్ట్రుమెంటల్ అపాయి మెంట్స్ నిర్వహించడంతో పాటు జమ్మూకశ్మీర్, ఈశా న్య ప్రాంతాల్లో ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లు నిర్వహిం చిన అపారమైన అనుభవం ఆయనకు ఉందని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారత-మయన్మార్ సరిహద్దు సమీపంలో తిరుగుబాటు గ్రూపులకు వ్యతిరేకంగా ఇరుదేశాల సైన్యం సమన్వయ కార్యకలాపాలు కొనసాగించేలా చేయగలిగారు. బాలాకోట్ సర్జికల్ స్ట్రైక్స్ ప్రణాళికలో కూడా ఆయన పాల్గొన్నారు. సైన్యంలో ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం, ఉత్తమ యుద్ధ సేవా పతకం, అతి విశిష్ట సేవా పతకం, సేన పతకం, విశిష్ట సేవా పతకాలను అందుకున్నారు.

1961 మే 18న జన్మించిన అనిల్ చౌహాన్ డెహ్రాడూన్‌లోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. 1981లో ఇండియన్ ఆర్మీ 11 గోరా? రైఫిల్స్‌లో చేరారు. మేజర్ జనరల్ ర్యాంకులో బారా ముల్లా సెక్టార్‌లోని ఇన్‌ఫాంట్రీ డివిజన్ కమాండంట్ గా వ్యవహరించారు. ఆ తర్వాత లెఫ్టినెంట్ జనరల్‌గా ఈశాన్య ప్రాంతాల్లో పనిచేశారు. జనరల్ ఆఫీసర్‌గా 2019 సెప్టెంబర్ నుంచి ఈస్టర్న్ కమాండ్‌కు కమాండింగ్ ఇన్ చీఫ్‌గా పనిచేశారు. మే 2021న పదవీ విరమణ చేశారు.




# రష్యాపై మరిన్ని ఆంక్షలు ప్రతిపాదించిన ఈయు

## ఉక్రెయిన్‌పై యుద్ధ సన్నాహాల నేపథ్యంలో నిర్ణయం


బ్రసెల్స్: ఉక్రెయిన్‌పై యుద్ధ విరమణకు వత్తిడి పెంచేందుకు యూరోపియన్ యూనియన్ రష్యాపై కఠినతరమైన ఆంక్షలను ప్రతిపాదించింది. అంతకు ఓముందు ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ సీనియర్ ఆర్థిక సలహాదారు ఒక ప్రకటన విడుదల చేస్తూ శిలాజ ఇంధనాల అమ్మకాల నుండి రష్యాకు వచ్చే డబ్బును మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఈయుకి విజ్ఞప్తి చేశారు. యూరోపియన్ కమీషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ బుధవారం ఉక్రెయిన్‌పై రష్యా మరోమారు యుద్ధానికి కాలుదువ్వుతున్న నేపథ్యంలో తాజా ఆంక్షలను ప్రతిపాదించారు, ఇందులో మరింత వాణిజ్య పరిమితులు, వ్యక్తిగత బ్లాక్‌లిస్టింగ్‌లు, మూడవ దేశాలకు చమురు ధర పరిమితి ఉన్నాయి. ఈ ప్రతిపాదన ఇప్పుడు కూటమిలోని 27 సభ్య దేశాలకు వెళుతుంది. కొత్త ఆంక్షలపై ఉన్న విభేదాలను అధిగమించి వాటిని అమలు చేయడానికి ఏకాభిప్రాయాన్ని చేరుకోవలసి ఉంటుంది. రష్యా పాక్షిక సైనిక సమీకరణ, పాశ్చాత్య దేశాలకు అణు బెదిరింపులు, ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లడంవంటి చర్యలనేపథ్యంలో ఈయు తాజా ప్రతిపాదనలు చేసింది.

"మేము ఉక్రెయిన్‌లో బూటకపు ప్రజాభిప్రాయ సేకరణను లేదా ఏ విధమైన విలీనాన్ని అంగీకరించము. అంతేగాక దీనికి క్రెమ్లిన్ మూల్యం చెల్లించేలా చేయాలని మేము నిశ్చయించుకున్నాము" అని వాన్ డెర్ లేయన్ బుధవారం విలేకరులతో అన్నారు. "మేము రష్యాపై ఆంక్షల కొత్త ప్యాకేజీని ప్రతిపాదిస్తున్నాము." అని తెలిపారు. పారిశ్రామిక దేశాల జి7 కూటమిలో ఈయు దేశాలు ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ కూడా సభ్యులుగా ఉన్నాయి. బీమాదారుల ద్వారా చమురు ధరల పరిమితిని ఉంచడానికి ఇప్పటికే ఈయు అంగీకరించింది.

ఈయు ఈ ఏడాది చివర్లో రష్యన్ చమురు దిగుమతిని నిలిపివేయడానికి ఇప్పటికే అంగీకరించినప్పటికీ, యూరోపియన్ కంపెనీలను సముద్రమార్గాన రవాణాకు బీమా చేయకుండా నిషేధించకపోతే మాస్కోకు పెద్దఎత్తున నగదు ప్రవహిస్తూనే ఉంటుందని చెప్పారు.

# రష్యాపై అమెరికా తాజా ఆంక్షలు

**జాబితాలో ఆర్థిక, ఇంధన, చమురురంగాలు ◆ చైనాతో వాణిజ్య సహకారంపై మాస్కో దృష్టి**




వాషింగ్టన్: రష్యాపై యుఎస్ తాజాగా పలు ఆంక్షలు విధించింది. ఆంక్షల జాబితాలో ఆర్థిక, ఇంధన రంగాలతోపాటు చమురు వంటి శిలాజ ఇంధనాలను చేర్చడంతో ఈ పరిణామం రష్యా దీర్ఘకాలిక ఆర్థిక సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు. సెమీకండక్టర్లు, సెన్సార్లు, నావిగేషన్ వంటి అత్యాధునిక సాంకేతికత పరికరాల దిగుమతులపై మాస్కోపై గతంలోనే ఆంక్షలు ఉన్నాయి. అమెరికా రష్యాపై మరిన్ని ఆంక్షలు విధిస్తోందని అమెరికా విదేశాంగ శాఖ ఆంక్షల సమన్వయ అధిపతి బుధవారం తెలిపారు. సెనేట్ ఫారిన్ రిలేషన్స్ కమిటీకి సిద్ధం చేసిన నివేదికలో ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల్లో రష్యా నిర్వహించిన "బూటకపు" ప్రజాభిప్రాయ సేకరణపై మాస్కోపై తీవ్రమైన ఆర్థిక వ్యయాలను నివారించేందుకు వాషింగ్టన్ మిత్రదేశాలు భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నట్లు జేమ్స్ ఓ'బ్రియన్ చెప్పారు.రష్యా ఆర్థిక వ్యవస్థ, దాని సైనిక సరఫరా లింకులపై వాషింగ్టన్ దృష్టిసారిస్తూనే ఉన్నామని, ప్రతి ఆరువారాలకు సగటున రష్యాపై ఆంక్షలు విధించే దిశగా బిడెన్ పరిపాలన వేగం కొనసాగుతుందని ఓ'బ్రియన్ చెప్పారు.

ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా దాడిచేసిన తర్వాత మాస్కోను లక్ష్యంగా చేసుకుని యునైటెడ్ స్టేట్స్ అనేక విడతలుగా ఆంక్షలు విధించింది. వాషింగ్టన్,దాని జి7 భాగస్వాములు తాము రష్యన్ చమురుపై ధరల పరిమితిని ఉంచుతామని చెప్పారు. అయితే ఇంధన ధరలు, సరఫరాగురించి ఆందోళనలపై నేరుగా ప్రధాన రష్యన్ ఇంధన కంపెనీలను లక్ష్యంగా చేసుకోకుండా అడ్డుకున్నారు. రష్యా ఇప్పుడు కలిగి ఉన్న హార్డ్ కరెన్సీకి అతిపెద్దమూలం సహజవాయువు అమ్మకాల నుండి వస్తోందని రోసెన్‌బర్గ్ చెప్పారు. ఫిబ్రవరి24 ఉక్రెయిన్ వార్‌కు ముందు రష్యానుంచి ఎక్కువ మొత్తంలో చమురును కొనుగోలు చేస్తున్న దేశం భారత్. భారత్ పునరాలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఓ'బ్రియన్ హెచ్చరించారు.భారతదేశం కొనుగోళ్లు తగ్గింపులో ఉన్నపుడు భారీవాల్యూమ్‌లు మాస్కో ఆర్థిక వ్యవస్థ పతనమవుతున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. యునైటెడ్ స్టేట్స్,ఇతర G 7 దేశాలు మాస్కో ఆదాయాన్ని మరింత తగ్గించడానికి డిసెంబర్ నాటికి రష్యా చమురుపై ధరలపరిమితిని విధించే ప్రణాళికలో భారతదేశం చేరుతుందని ఆశిస్తున్నాయి. ఇదిలా వుండగా పాశ్చాత్య దేశాలు రష్యాను లక్ష్యంగా చేసుకోవడంతో.. మాస్కో చైనాతో సహకారంపై దృష్టి పెట్టింది. రెండుదేశాలు తమ వాణిజ్యాన్ని పెంచుకున్నాయి. రష్యన్‌కంపెనీలు యువాన్‌లో రుణాన్నిజారీచేయడం ప్రారంభించాయి.

**చనిపోయిన చట్టసభ సభ్యురాలు**

# జాకీ ఎక్కడ అంటూ బిడెన్ ప్రశ్నలు

## కంగుతిన్న అమెరికన్లు

ఇండియానా(యుఎస్): "వేర్ ఈజ్ జాకీ?" అంటూ చనిపోయిన ఇండియానా కాంగ్రెస్ సభ్యురాలి గురించి అధ్యక్షుడు జో బిడెన్ చేసిన వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో హల్ చల్ చేశాయి. బుధవారం అధ్యక్షుడు బిడెన్ ఆకలిపై ఇండియానా కాంగ్రెస్‌లో నిర్వహించిన ఒక సమావేశంలో తన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. "జాకీ, మీరు ఇక్కడ ఉన్నారా? జాకీ ఎక్కడ ఉన్నారు? ఆమె ఇక్కడే ఉంటుందని నేను భావిస్తున్నాను," అని బిడెన్ అనడంతో అందరూ విస్మయానికి గురయ్యారు. అమెరికన్ కాంగ్రెస్‌లో ఇండియానా రిపబ్లికన్ ప్రతినిధి జాకీ వాలోర్స్కీ కారు ప్రమాదంలో ఆగష్టు 3కారు ప్రమాదంలో మరణించినట్లు బ్లూమ్ బెర్గ్ నివేదించింది. ఇండియానా జిల్లాలో జరిగిన యాక్సిడెంట్‌లో ఆమె ఇద్దరు సిబ్బంది కూడా మరణించారని నివేదిక పేర్కొంది. ఎల్‌కార్ట్ కౌంటీ షెరీఫ్ ఆఫీస్ సిబ్బంది జాచెరీ పాట్స్ నడుపుతున్న టయోటా రావ్4 క్రాష్‌లో తప్పు జరిగినట్లు కనుగొంది. బిడెన్ అనేక విషయాలలో వాలోర్స్కీతో విభేదించినప్పటికీ "ఆమె పనిచేసిన హౌస్ వేస్ అండ్ మీన్స్ కమిటీలో చూపిన పనితీరుకు ఆమె రెండు పార్టీల సభ్యులచే గౌరవించబడ్డారు.

అధిక స్థూలకాయాన్ని అధిగమించ డా నికి 2030 నాటికి, దీర్ఘకాలిక ఆకలిని అంతం చేయడానికి తాజా సదస్సులో ఒక ప్రణాళికను రూపొందించారు. అయితే సోషల్ మీడియాలో చాలా మంది ఇంటర్నెట్ వినియోగదారులను బిడెన్ వ్యాఖ్యలు కలవరపెడుతున్నాయి. "మేము వృద్ధాప్యం మీద పడిన ఒక వయోవృద్ధునితో పరిపాలించబడుతున్నాము. దేవుడు మాకు సహాయం చేస్తాడు" అని సోషల్ మీడియాలో ఓ వ్యక్తి కామెంట్ చేశారు.

# హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలి

**పేరు మార్పుతో పైశాచిక ఆనందం పొందుతున్న జగన్‌రెడ్డి ◆ బోండా ఉమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష**



విజయవాడ: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని విజయవాడసెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ పేరునే కొనసాగించేంత వరకు తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. దేశంలోనే మేటిగా పేరొందిన వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణమన్నారు.ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చడమంటే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని మంటకల పడమేనని, జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చాలని వైఎస్ఆర్‌తో సహా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి ఆలోచన చెయ్యలేద న్నారు. అలాంటి దుర్మార్గపు ఆలోచన జగన్‌రెడ్డికి రావటం శోచనీయమన్నారు. తెలుగు జాతికి ఇంతటి అన్యాయం జరుగుతుంటే వైసీపీ ప్రభుత్వంలో ఉన్న నాయకులు దాన్ని సమర్థించుకోవటం సిగ్గుచేటు అన్నారు. 36ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం అర్థరహితమే కాకుండా అనాలోచిత నిర్ణయమన్నారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వం దారి మళ్ళించిన రూ.400 కోట్లను వెంటనే వెనక్కి ఇచ్చే యాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఫ్లోర్ లీడర్ నెలి బండ్ల బాలస్వామి, 24 డివిజన్ అధ్యక్షులు ఇజ్జడా దుర్గారావు, కార్యదర్శి బత్తుల అప్పారావు, వేమూరి జనార్దన్, గండేటి మురళి, తిరుమల శెట్టి ఉదయభాస్కర్, పరుచూరి రవి, బత్తుల శివగర్ల పాటి ఉష, రమణ, కర్రీ గోవిందు, ఉదయ భాస్కర్, సుజాత, రాంబాబు, పాడాల రాము, వంజరపు కోటి ,అప్పారావు, వీర బాబు, ఇజ్జడ పవన్‌కుమార్, నెల్లి దుర్గారావు, బుగతా జోగేశ్వరరావు ప్రసాద్‌రాజు, తిరు పతిరావు, కుమారి, వంజరపు వేణు, నందు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ

# పేరు మార్పుపై ప్రజా బ్యాలెట్




గుంటూరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి వైకాపా ప్రభుత్వం అన్న ఎన్టీఆర్ పేరు తొలగింపు నిర్ణయాన్ని ఖండిస్తూ జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో రూపొందించిన "ప్రజా బ్యాలెట్" పోస్టరును గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ చేతులమీదగా మాజీమంత్రులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కొల్లు రవీంద్ర, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నన్నపనేని రాజకుమారి, అర్బన్ టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్, తూర్పు టిడిపి ఇంచార్జి మొహమ్మద్ నసీర్, మద్దిరాల మ్యాని, మన్నవ మోహన్ కృష్ణ, పోతినేని శ్రీనివాస్, దాసరి రాజామాస్టర్, వైవి అంజనేయులు, తెలుగుదేశంపార్టీ, అనుబంధ సంఘాల నాయకులతో కలిసి విడుదల చేసి "ప్రజాబ్యాలెట్‌ను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# ఎన్టీఆర్ ఒక బహుముఖ ప్రజ్ఞశాలి: గోరంట్ల



గుంటూరు: తెలుగు జాతి ముద్దుబిడ్డ, మహనీయుడు నందమూరి తారక రామారావు అని రాజమండ్రి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కొనియాడారు. ఆయన ప్రస్థానం గుంటూరు జిల్లా నుండే ప్రారంభమైందన్నారు. తెలుగు వారికి కూడా ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని గుర్తింపు తీసుకొచ్చింది ఎన్టీఆర్ అని అన్నారు. గుంటూరులో బుధవారం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ ఒక చరిత్ర అని సినీ,రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసి కోట్లాదిమంది అభిమానులను సంపాదించారని అన్న నందమూరి తారక రామారావు సినీరంగంలో వెయ్యని వేషమంటూ లేదని, అన్న ఎన్టీఆర్ బహుముఖ ప్రజ్ఞశాలి అని ఆయన సినీ రంగంలో ఒక దర్శకుడి గా, నిర్మాతగా, కథానాయకుడిగా, ఎడిటర్‌గా చేశారని, ఆయన సినిమాలు ఆయనలాగే సమాజానికి సందేశం ఇచ్చే విధంగా ఉంటాయని గోరంట్ల అన్నారు. భారతదేశ రాజకీయాల్లో ఎందరికో ఆదర్శ మూర్తిగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకుని తను రాజకీయాల్లోకి వచ్చానని, చివరి వరకు ఆయనతోనే ఉన్నానని, ఆయన మార్గంలోనే నడిచానని గోరంట్ల తెలిపారు. అన్నగారు ఎప్పుడూ యువకులను ప్రోత్స హిస్తూ ఉండేవారని, రాజకీయాల్లో యువతకు బంగారు బాట వేసేవారని నేడు రాజకీయాల్లో ఉన్న ఎందరో నాయకులు అన్న భిక్షతోనే రాజకీయ జీవితాన్ని ప్రారంభించారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.



## హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడం దుర్మార్గం

● గూడూరులో కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల నిరసన



పెడన: ఆరోగ్య యూనివర్సిటీకి పేరు మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ గూడూరు మెయిన్ రోడ్ సెంటర్ నందు నిర్వహించన ఒక్క రోజు నిరసన దీక్షకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో వారి నుంచి తప్పించుకుని కృష్ణ ప్రసాద్ దీక్షా శిబిరానికి చేరుకున్నారు. అనంతరం శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్టీఆర్ పేరు మార్చాడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం వెంటనే జీవోను రద్దు చేసి వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపును నిరసిస్తూ భీమవరంలో రిలేనిరాహార దీక్షలు

● మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేపట్టనున్న టీడీపీ నేతలు

భీమవరం: విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలిగించి జగన్‌రెడ్డి తన తండ్రి పేరు పెట్టడాన్ని నిరసిస్తూ భీమవరంలో టీడీపీ శ్రేణులు మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భీమవరం టౌన్ వీరమ్మ చెరువు వద్ద ఉన్న బీ.వీ.రాజ్ పార్క్ సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతలు దీక్ష చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మూడు రోజుల పాటు నిరసన రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని బుధవారం మొదటి రోజున భీమవరం పట్టణ టీడీపీ నాయకులు, గురువారం వీరవాసరం మండల టీడీపీ నాయకులు, శుక్రవారం భీమవరం



మండల టీడీపీ నాయకుల నిరాహార దీక్షలో పాల్గొంటారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ తోట సీతారామలక్ష్మీ పేర్కొన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ దీక్షలకు పార్టీ నేతలు, కార్యకర్తలు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ చరిత్రహీనుడిగా మిగిలిపోవడం ఖాయం : దేవినేని ఉమా

● కొండపల్లిలో నిరసన దీక్ష



మైలవరం: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును తొలగించడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి మున్సిపాలిటీకి చెందిన టీడీపీ కౌన్సిలర్లు, పార్టీ నేతలతో కలిసి ఆయన నిరసన దీక్షలో కూర్చున్నారు. అనంతరం దేవినేని ఉమా మాట్లాడుతూ... 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించారని, 1998లో చంద్రబాబు నాయుడు వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టి గౌరవించారని అన్నారు. యూనివర్సిటీకి పేరు మార్పు చేయడం దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదని, వైసీపీ ప్రభుత్వం కావాలనే ఎన్టీఆర్ ప్రతిష్టకు భంగం కలించేందుకే పేరు మార్చడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడన్నారు. ఇప్పటికైనా చారిత్రక నేపథ్యం ఉన్న ఎన్టీఆర్ పేరును తొలగించడం బాధాకరమని, వెంటనే హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఎన్టీఆర్ పేరును తొలగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో మూడో రోజు రిలే నిరాహార దీక్ష



తిరువూరు: తిరువూరు టౌన్ బోసుబొమ్మ సెంటర్ నందు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ప్రారంభించారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ గత రెండు రోజులు టీడీపీ నేతలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. వారికి శావల్ దేవదత్ సంఘీభావం తెలిపి నిరసనల్లో పాల్గొన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఇక్బాల్ నోరు అదుపులో పెట్టుకోవాలి



శ్రీసత్యసాయి జిల్లా: ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ నోరు అదుపులో పెట్టుకోవాలని టీడీపీ మహిళా నేతలు మండిపడ్డారు. సినీ నటుడు, హిందూపురం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు ఖండించారు. ఇక్బాల్ లాంటి నేతలు ఎంతో మందికి వెన్నుపోటు పొడిచి ఎమ్మెల్సీ స్థాయికి వచ్చారని, మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో ఏ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందో చెప్పాలని సవాల్ విసిరారు. పక్క వారిని విమర్శించే వారు ముందు తమ పార్టీలో ఉన్న విబేధాలను సరిచూసుకుంటే మంచిదని హితవు పలికారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపు కుట్రపూరితం : బి.వి జయనాగేశ్వర్‌రెడ్డి

● ఎమ్మిగనూరులో నిరసన దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు



ఎమ్మిగనూరు: ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పేరును ప్రభుత్వం కుట్ర పూరితంగా మార్చిందంటూ ఎమ్మిగనూరులో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బి.వి జయనాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పు ప్రభుత్వం కుట్రపూరితంగా చేసిందని, ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలను దగ్ధం చేశారు. ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్‌రెడ్డి ఎన్టీఆర్ పేరు మార్చుతూ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఇటువంటి మూర్ఖపు నిర్ణయాలు ఇంతకు ముందు ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం తీసుకోలేదన్నారు. జగన్‌రెడ్డి అనాలోచిన నిర్ణయం కారణంగా మెడిసిన్ విద్య పూర్తి చేసిన విద్యార్థులు భవిష్యత్‌లో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2024లో టీడీపీ అధికారంలోకి రాగానే వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాతపట్నంలో టీడీపీ శ్రేణుల రిలేనిరాహార దీక్షలు

**● సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి**



పాతపట్నం: విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడాన్ని నిరసిస్తూ టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. పాతపట్నం నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ పేరు మార్చుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలను దహనం చేశారు. ఎన్టీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేసేందుకే జగన్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని, వెంటనే హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తించు అంబటి

**● రైతుల గురించి మాట్లాడే అర్హత రాంబాబుకు లేదు : భీమనేని వందనాదేవి**




సత్తెనపల్లి: నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకొని ప్రవర్తిస్తే అందరికి మంచిదని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమనేని వందనాదేవీ హెచ్చరించారు. అమరావతి రైతుల గురించి మాట్లాడే అర్హత అంబటికి లేదని, రైతుల కష్టాన్ని హేళన చేస్తూ మాట్లాడిన అంబటి మంత్రి పదవికి అనర్హుడు అని ఆమె వ్యాఖ్యానించారు. అమరావతి రైతుల తమ భూమిని రాష్ట్రాభివృద్ధి త్యాగం చేసి... జగన్ ప్రభుత్వం కారణంగా రోడ్డున పడ్డారని అన్నారు. రైతుల విలువ ఎంతో తెలియాలంటే పాదయాత్రలో ఒక్క రోజు నడవాలన్నారు. మంత్రి పదవీ కాపాడుకోవడం కోసం జగన్‌రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతూ అంబోతు రంకెలు వేస్తున్నారని మండిపడ్డారు. అన్నం పెట్టే రైతును, మహిళల్ని గౌరవించడం అంబటి నేర్చుకోవాలని లేదంటే పుట్టగతులు లేకుండా పోతావ్ అని వందనదేవీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి వరలక్ష్మి, నరసరావుపేట పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, నరసరావుపేట పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, సత్తెనపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొర్రెపాటి సుశీల, పెద్దకూరపాడు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు అనుపకళ, నందిగం గ్రామ సర్పంచి బలిజేపల్లి రమాదేవి, గద్దె అనురాధ, బోడెంపూడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

**● పెనమలూరులో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్షలు**

పెనమలూరు: ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును మార్చడాన్ని నిరసిస్తూ పెనమలూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. బుధవారం పెనమలూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నిరసన శిబిరాలను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బోడె ప్రసాద్, మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావులు సందర్శించారు. దీక్ష చేపడుతున్న శ్రేణులకు సంఘీభావం తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వర్సిటీకి గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ పేరు మార్చడం దుర్మార్గమన్నారు. వెంటనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని, లేకుంటే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్‌రెడ్డి ఈ విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ లాంటి మహనీయుడి పేరు తొలగించడం దుర్మార్గమని, ఆయన



పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకున్నాడు

**● పెనమలూరులో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్షలు**



కాకినాడ: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల రక్తం తాగడమే పనిగా పెట్టుకుందని, ఏడు సార్లు విద్యుత్ చార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ బస్ చార్జీలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ నియోజకవర్గ పరిశీలకులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు కాకినాడలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిత్యావసరాల ధరలతో పాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరగడంతో సామాన్యుడు బతకలేని పరిస్థితులు కల్పించారని మండిపడ్డారు. బీదప్రజలు పట్టెడన్నం కడుపునిండా తినలేని దైన స్థితికి ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని, చెత్తపై పన్ను విధించడం దారుణమని చెత్త పన్ను రద్దుచేసే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బాదుడే బాదుడు కార్యక్రమానికి ఎక్కడికెళ్లినా అపూర్వమైన స్పందన వస్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము బీదలపక్షం అని ఓట్లెయించుకొన్న వైసీపీ నేతలు ఇప్పుడు ఏమయ్యారో తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులపై జరుగుతున్న దాడులు ఆపాలి : టీడీపీ శ్రేణుల నిరసన




గుంతకల్లు: దళితులపై జరుగుతున్న దాడుల్ని వెంటనే ఆపాలని గుంతకల్లు టీడీపీ ఎస్సీసెల్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. జగన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో దళితులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌రెడ్డి దళితులపై చిన్నచూపు చూస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ నిధుల్ని దారి మళ్లించడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. దళితులపై జరుగుతున్న దాడుల్ని ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని, లేదంటే రాబోయే రోజుల్లో దళితులే జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించడం దుర్మార్గం



మచిలీపట్నం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించడాన్ని దుర్మార్గమని, ఎన్టీఆర్ పేరు యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం నియోజకవర్గములో వరుసగా మూడో రోజు టీడీపీ శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర హాజరై దీక్ష చేస్తున్న వారికి సంఘీభావం తెలిపారు. దీక్షకు తెలుగు మహిళలు సంఘీభావం తెలిపి నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీలకు సముచిత స్థానం : నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి



అన్నమయ్య జిల్లా: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని, రాష్ట్రంలో బీసీ వ్యతిరేక పాలన సాగుతోందని పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దఎత్తున బీసీలకు పదవులిచ్చామని ఆర్భాటాలు తప్ప చేసిదేమీ లేదన్నారు. స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్ల కోతతో 16,800 మంది పదవులకు దూరమయ్యారని ఆక్షేపించారు. బీసీ జనగణన కోరుతూ 2014లోనే టీడీపీ తీర్మానం చేసిందని, మళ్లీ తీర్మానం పేరుతో జగన్ బీసీలను మోసం చేశారని అన్నారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌రెడ్డికి లేదన్నారు. బీసీలకు పూర్తి న్యాయం ఒక్క టీడీపీ హయాంలోనే జరిగిందని, 36 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగింపుపై విశాఖలో టీడీపీ శ్రేణుల నిరసన దీక్ష

విశాఖ ఉత్తరం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ విజయ్‌బాబు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్థానిక 46వ వార్డు శాంతి నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శ్రేణులు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులర్పించారు. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎన్టీఆర్ పేరు కొనసాగిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఎన్టీఆర్ పేరు తిరిగి నియమించే వరకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిశీలకులు రాజాన రమేష్‌కుమార్, విశాఖ జిల్లా పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు పైలా ముత్యాలనాయుడు,జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్, జిల్లా పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి పొలమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బొద్దేపల్లి లలిత, జిల్లా పార్టీ కార్యదర్శి జాన్, జిల్లా పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత కార్యదర్శి ముక్కా శివ, మహేష్, జిల్లా పార్టీ తెలుగు మహిళా కార్యదర్శి సౌజన్య లక్ష్మీ, లావణ్య అధికార ప్రతినిధి ప్రమీలరావు, విశాఖ జిల్లా పార్లమెంటరీ పార్టీ బి.సి సెల్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, మాజీ



కార్పొరేటర్ పామోటి బాబ్జీ, బి.సి సెల్ వైస్ ప్రెసిడెంట్ రాజు, కోలా రామారావు, నియోజకవర్గ మహిళా ప్రెసిడెంట్ తోట శ్రీదేవి, 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవికుమార్, కోనేటి సురేష్, 42వ వార్డు ప్రెసిడెంట్ కన్నం వెంకటరమణారావు, 43వ వార్డు ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్, 45వ వార్డు ప్రెసిడెంట్ భరణికానరాజు, సెక్రటరీ నరేంద్ర, శెట్టి మోహన్‌దాస్, లక్ష్మణ్, 46వ వార్డు ఐటిడిపి ఛాంపియన్ జోష్, రామలక్ష్మి, 47వ వార్డు సెక్రటరీ రాజు ఏడుకొండలు, నూకరాజు, మహేష్, 49వ వార్డు సెక్రటరీ వాసు, ఐటిడిపి ఛాంపియన్ కోలా సాయి దినేష్, 50వ వార్డు ప్రెసిడెంట్ సనపల వరప్రసాద్ 54వ వార్డు ప్రెసిడెంట్ కుట్టా కార్తీక్, 55వ వార్డు ప్రెసిడెంట్ గంట్యాడ వీరు బాబు, విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, వార్డు మహిళా కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలి : అఖిలప్రియ



నంద్యాల: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేయించుకోవాలన్నారు. ఈ మేరకు బుధవారం నంద్యాల పట్టణంలోని భూమా అఖిలప్రియను ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆమె నివాసంలో కలిసి ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన మద్దతు ఎప్పటికీ ఉంటుందని అఖిలప్రియ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్షలు



కాకినాడ: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ ప్రత్తిపాడు మండలంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు కొంసాగించాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బద్ది రామారావు, మండల పార్టీ కార్యదర్శి ఉల్లి వీరభద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఈగల దేవుడు, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు బచ్చల గంగ, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బద్ది రామకృష్ణ, పార్లమెంట్ కమిటీ సభ్యురాలు బండి దీనా కుమారి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బద్ది వెంకట రమణ, పార్లమెంట్ లీగల్ సెల్ కార్యదర్శి రాయి శ్రీనివాస్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు కొయ్యా రమణ, పోలం చిన్న, పోలం వెంకట రత్నం, గుండ్రాసు సత్యనారాయణ, ప్రగడ మహేష్, కీర్తి శివ గణేష్, సీనియర్ నాయకులు ఓలేటి లక్ష్మీనారాయణ, మేరపాల నర్సయ్య, నక్కా నాగేశ్వరావు, కంచిబోయిన శ్రీను, అవాల ప్రసాద్, ఈగల అమ్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరు తొలగించడం కుట్రపూరితం : తంగిరాలసౌమ్య

నందిగామ టౌన్ : ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరును తొలగించడాన్ని ఖండిస్తూ బుధవారం ఉదయం నందిగామలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తంగిరాల సౌమ్య సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించడం జరిగిందని, 1998లో చంద్రబాబు హెల్త్ యూనివర్సిటీగా పేరు పెట్టడం జరిగిందన్నారు. యూనివర్సిటీకి ఉన్న పేరు మార్చడం గత చరిత్రలో ఎన్నడూ చూడలేదని, ఎన్టీఆర్ పేరును జగన్‌రెడ్డి కుట్రపూరితంగా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చారిత్రక పురుషుల్ని అవమానిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో వ్యక్తమౌతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు జగన్‌రెడ్డి ఈ



విధమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని తంగిరాల సౌమ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డేల్లి సాంబశివరావు, చిరుమామిళ్ల నానాజీ, సయ్యద్ అజీమ్, టంగుటూరి కామేష్, అన్నం బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పట్టించుకోండి

● అనంతపురంలో టీఎన్‌టీయూసీ నేతల నిరసన



అనంతపురం అర్బన్: అనంతపురం జిల్లాలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు వేకల వెంకటేసుగౌడ్ ఆధ్వర్యంలో డిప్యూటీ లేబర్ కమిషనర్ ఆఫీస్ నందు జిల్లా టీఎన్‌టీయూసీ నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణం, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ నారాయణస్వామియాదవ్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మారెప్ప తదితరులు డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో వైఎస్ఆర్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినఅనంతరం ఇసుక, సిమెంటుతో పాటు నిర్మాణ రంగానికి సంబందించిన అన్ని మెటిరియల్స్‌పై రెట్టు భారీగా పెంచారని, దీంతో చాలా మంది కార్మికులు పనులు లేక జీవనాదారం కోల్పోతున్నారని అన్నారు. మరికొంత మంది కరోనా కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని, జగన్‌రెడ్డి అనాలోచిన నిర్ణయం కారణంగా రోజువారి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు పూల బాషా, టీఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి, శిరివాటి ఉన్నూర్, సత్యనారాయణ, టీడీపీ నాయకులు రాజేష్ శ్రీనివాసులుగౌడ్, తెలుగు మహిళ అధ్యక్షులు విజయ, జె ఎం బాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, వసుంధర సుజాతమ్మ, తెలుగు యువత జిల్లా నాయకులు వద్దే సుంకన్న, టీఎన్‌టీయూసీ నాయకులు ముబారక్, ఆటో వేణు, శంకర్, వద్దే మురళి, ముత్యాలు వన్నూర్, వెంకటేసు నాగరాజు, మహమ్మద్ శఫి, మహ్మద్ రసఫి, రంగ, మంజు నాయక్, అంజి, సాయి కుమార్ రామంజి తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పు దుర్మార్గం

● జగ్గయ్యపేటలో రిలేనిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు



జగ్గయ్యపేట: జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గుడు కాబట్టే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చి విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, విజయవాడ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట పట్టణంలో కమలహాలు సెంటర్ పాత అన్నా క్యాంటీన్ వద్ద దీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. దీక్ష శిబిరంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, షేక్ సత్తార్, సామినేని మనోహర్, పేరం సైదేశ్వరరావు, వేదులాపురి సైదా, గొట్టే నాగరాజు, పున్నా ఉపేంద్ర, కొర్రకూటి సైదులు, గోనెల పద్మలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్, శ్రీరాం చిన్నబాబు, తెలుగుదేశం పార్టీ అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, నూకల కుమార్ రాజా, యలమంచిలి రాఘవ, మైనేని రాధాకృష్ణ, కల్యాణం కృష్ణారావు, గట్టీడి దుర్గా ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు, కానూరి కిషోర్, గింజుపల్లి రమేష్,ధూళిపాళ్ల లక్ష్మణరావు, కర్రి చిన్న, అట్లూరి వెంకటేశ్వరరావు, గుత్తా సురేష్,బోందుల బాలాజీ సింగ్, ముత్తవరపు వెంకటేష్,దుగ్గిరాల మహేష్ బాబు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, సూర్యదేవర రాంప్రసాద్, గెల్లా వైకుంఠేశ్వర రావు, కర్ల జోజి, గుంజ ఏడుకొండలు, దొల్లా వెంకటేశ్వరరావు, కల్యాణం సూర్యప్రకాష్, మారెపల్లి బాషా, కటికల అనీల్, మల్లెల కొండ, పచ్చిశెట్టి బాబ్జీ, దేవరకొండ ఆనంద్, తిమ్మసర్ధి రామారావు, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, షేక్ ఇంతియాజ్, కేళి నాగేశ్వరరావు, రావూరి విశ్వనాధం,శ్రీను, దోగుపర్తి విష్ణు, కోటగిరి సుధాకర్, మల్లెల కనకరాజు, కాటగాని స్వామీ గౌడ్, మైల రమణ రెడ్డి, గంగదారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక బోర్డును జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

● ఒంగోలులో టీఎన్‌టీయూసీ నేతల నిరసన



ఒంగోలు: రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ఈ మూడు సంవత్సరాల కాలంలో మరింత రెట్టింపు అయ్యాయని, కార్మికులకు పనులు లేక ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని ప్రకాశం జిల్లా టీఎన్‌టీయూసీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కారణంగా రాష్ట్రంలోని అనేక మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే జగన్ ప్రభుత్వం చోద్యం చూస్తుందంటూ నేతలు మండిపడ్డారు. బుధవారం జిల్లా కార్మిక శాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దుర్మార్గమని, 1214 నెంబర్ సర్క్యులర్ ద్వారా సంక్షేమ బోర్డు నుంచి వచ్చే వివిధ పథకాలను నిలిపివేయడం దుర్మార్గమన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న మిగులు నిధులను కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలి, కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం ఉన్న డబ్బులను మొత్తం తీసుకుని వాడుకుటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు అయిన సంక్షేమ బోర్డును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు, రాష్ట్ర కార్యదర్శులు చుండూరి వెంకటేశ్వర్లు, వి.రామమూర్తి, ఒంగోలు పార్లమెంట్ టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కొక్కెర నాగరాజు, ఒంగోలు పార్లమెంట్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, ఒంగోలు నియోజకవర్గ టీఎన్‌టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జెట్టీ వెంకటేశ్వర్లు, అబ్బూరి రాంబాబు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి చల్లా కాశిరావు, దోర్నాల టీఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు కటికల శ్రీను, బి.రమేష్, బి.అనిల్, దొడ్డా శేషాద్రి, ఎస్.పవన్ కళ్యాణ్, కె.దానం తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో టీడీపీ శ్రేణుల రిలేనిరాహార దీక్ష



బండి ఆత్మకూరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును కుట్రపూరతంగా తొలగించడాన్ని నిరసిస్తూ శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు బండి ఆత్మకూరులో టీడీపీ శ్రేణులు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జీవోలను దగ్ధం చేశారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు పోరాటం చేస్తామని నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సున్నిపెంటలో రిలే నిరాహార దీక్ష



ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును కుట్రపూరతంగా తొలగించడాన్ని నిరసిస్తూ శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు సున్నిపెంటలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. పాలన చేపట్టడం చేతగానీ జగన్‌రెడ్డి ప్రాంతాలు, వ్యక్తుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చర్యలకు నిరసనగా బచ్చుల అర్జునుడు నిరసన దీక్ష

● ఎన్టీఆర్ పేరు మార్పుపై ఆగ్రహం



గన్నవరం: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు నిరసన దీక్ష చేపట్టారు. కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన దీక్షలో ఆయన పాల్గొన్నారు. 1986లో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని స్థాపించారని, 1998లో చంద్రబాబు నాయుడు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టి గౌరవించారని తెలిపారు. ఉన్న యూనివర్సిటీకి పేరు మార్చడం దేశంలో ఎక్కడా లేదని, అలాంటిది జగన్‌రెడ్డి తన తండ్రి పేరు పెట్టడానికి ఉన్న పేరు తొలగించడం దుర్మార్గమన్నారు. ఎన్టీఆర్ పేరు తొలగించి జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోతారని అన్నారు. పరిపాలన చేయడం చేతకాక తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జగన్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా ఎన్టీఆర్ పేరు మార్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, అట్లూరి శ్రీనివాస్, చెన్నుబోయిన శివయ్య, వేములపల్లి శ్రీను, గుండపనేని బుజ్జి, చిరుమామిళ్ల సూర్యం, వేగిరెడ్డి పాపారావు, మూల్పూరి కళ్యాణి, వడ్డిల్లి లక్ష్మి, మజ్జిగ నాగరాజు, గండేపూడి నితీష్, మండాది రవీంద్ర, తుమ్మల జగన్, రొంటి సీతారామస్వామి, గుడివాడ విజయానంద్, అక్కినేని రవి, యార్లగడ్డ సత్యన్నారాయణ, పర్వతనేని చిన్నా, కొండపల్లి వెంకట్, ఆళ్ల సురేష్, మాకినేని శ్రీనివాస్, యలమంచిలి మూర్తి, శ్రీమన్నారాయణ, చెన్నుబోయిన మల్లిఖార్జున, సత్యన్నారాయణ, గుమ్మడి శేషగిరి, గంగాధర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే మా లక్ష్యం : కొల్లు రవీంద్ర




మచిలీపట్నం: పేదల ఆకలి తీర్చడమే తమ లక్ష్యమని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో పేదలకు భోజనం వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేదలకు అన్నం పెడుతుంటే జగన్ ఓర్చుకోలేకపోతున్నాడని, కాబట్టే ఉన్న క్యాంటీన్లు తొలగిస్తూ దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి నేటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చల్లరస్తా సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొల్లు ఫౌండేషన్ గత ఆరు సంవత్సరాలుగా మచిలీపట్నంలో ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత చదువులు చదివించేందుకు దోహదం చేసిందన్నారు. మానసింగా ఆరోగ్యవంతంగా లేని పిల్లలను ఆరోగ్యవంతులుగా తయారుచేయటానికి వారికి వైద్యం సహాయం నిర్వహించిందన్నారు. కరోనా సమయంలో ఇబ్బంది పడిన కుటుంబాలకు కొల్లు ఫౌండేషన్ బాసటగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాల్సిందే

అనకాపల్లి: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాల్సిందేనని, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలికులు బొర్రా నాగరాజులు డిమాండ్ చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగా ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ అనకాపల్లి పట్టణం, నెహ్రూ చౌక్(నాలుగు రోడ్ల జంక్షన్)నందు జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఒక్క మెడికల్ కాలేజీ కూడా నిర్మించలేని జగన్‌రెడ్డి ఉన్న హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీలో ఎవరికి లేదన్నారు. జగన్‌రెడ్డి తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఎన్టీఆర్‌ను రాజకీయాల్లోకి లాగుతున్నారన్నారు. తనపై ఉన్న ప్రజా వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్‌రెడ్డి ఎన్టీఆర్ పేరుపై రాజకీయ డ్రామాలుడుతున్నారని అన్నారు. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో వైద్య కళాశాల నిర్మించి దానికి వైఎస్ఆర్



పెట్టుకుంటుటే మంచిదన్నారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తాము పోరాటం చేస్తామని, మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు పీలా గోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలు మూడు రోజుల పాటు నియోజకవర్గంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, ఎన్టీఆర్-బాలకృష్ణా అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలి : ముద్దరబోయిన

● నూజివీడులో టీడీపీ నేత పర్యటన



నూజివీడు: మన-ఇంటికిమన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా బుధవారం నూజివీడు పట్టణం 19వ వార్డు (కోటవారిపేట)లో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండ శ్రీనివాసరావు, తుమ్మలపల్లి అశోక్, జాలాది సుధారాణి, తురక మాణిక్యాలరావు, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, కందుపల్లి చెన్నారావు, రాష్ట్ర బిసి సెల్ నాయకులు తలపంటి రాజశేకర్, కౌన్సిలర్ దాసరి స్వామి, వేమూరి కృష్ణ, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్, టౌన్ పార్టీ కార్యదర్శులు వేమారెడ్డి రామరాజు, చీపు రాంప్రసాద్, రాయి రంగారావు, దారుగ జగదీష్, మైనారిటీ సెల్ నాయకులు షేక్ సుభాని, ముళ్ళపూడి రామారావు, దుబ్బిరెడ్డి వెంకటరావు, తట్టుకోళ్ళ శివ నాగరాజు, షేక్ మునాఫ్, షేక్ జిలాని, షేక్ లాల్ సాహెబ్, గరబాప విజయ్ కుమార్, మీసపట్ల రాజేష్, యందూరి కిరణ్, తులిమెల్ల ఉమామహేశ్వరరావు, వనకూరి సోమయ్యా, పులపాక చంటి, చాలా అశోక్, పులపాక బాబు, రవి కిషోర్, మీసేపట్ల సురేష్, తొలిమెల్లి రత్నకుమారి, ఎలమర్తి నాని, కొమ్మ మహేష్, సగ్గుర్తి జయరాజు, మేడేపల్లి యాకోబు, కాటురి దుర్గ ప్రసాద్, తల్లిబోయిన వెంకటేశ్, నల్లిబోయిన కోటేశ్వరరావు, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు కొనసాగించాలి

● గాజువాకలో టీడీపీ శ్రేణుల క్యాండిల్ ర్యాలీ




గాజువాక: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గాజువాకలో టీడీపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● విశాఖలో టీఎన్‌టీయూసీ నేతల నిరసన



విశాఖ: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం విశాఖపట్నంలోని లేబర్ ఆఫీసు వద్ద నిర్మాణ కార్మికులతో వినూత్న రీతిలో పనిముట్లతో టీఎన్‌టీయూసీ సభ్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారని, పని లేక ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు లేక వలస వెళ్లిపోతున్నారని అన్నారు. పనులు దొరక్క పస్తులుండలేకప ఇప్పటికే అనేకమంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అయినా జగన్‌రెడ్డికి ఏమాత్రం చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. కరోనా సమయంలో కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కార్మికుల పోరాటంతో ఏర్పడిన సంక్షేమ బోర్డులో పథకాలను నిలిపివేస్తూ సర్క్యులర్ నెం 1214తో కార్మికుల పొట్టగొడుతున్నారని అన్నారు. కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు నిధులు రూ.800 కోట్లను జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా తాము పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని విశాఖ సౌత్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గండి బాబ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన 25 లక్షల ఇళ్లలో కనీసం 20 వేల ఇళ్ళ కూడా మొదలు పెట్టలేదని, ఉచితంగా అందించాల్సిన ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, ప్రధాన కార్యదర్శి లెనిన్‌బాబు, ఉపాధ్యక్షులు బండారు అప్పారావు, పరుచూరి ప్రసాద్, ఎం.అప్పలనాయుడు రాష్ట్ర నాయకులు ఉగ్రం, నరేంద్ర, రామకృష్ణ, బొడ్డు రమణ, శ్రీనివాసరావు, పార్లమెంటు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విల్లా రామ్మోహనకుమార్, నక్కా లక్ష్మణరావు, అనకాపల్లి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొండబాబు, వెంకన్న బాబు, సింహాద్రి, శ్రీకాంత్, సూర్యనారాయణ, గురుమూర్తి, తారక్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావం గల నాయకుడు గద్దె రామ్మోహన్

● శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఏ షరీఫ్ వెల్లడి



విజయవాడ: గద్దె రామ్మోహన్ అంకితభావంతో పనిచేస్తారని, ఎంపీగా చేసిన పనితీరు తాను గమనించానని, ఆయన ప్రజలతో మమేకమై, ఎన్నికలతో సంబంధంలేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యను పరిష్కరిస్తూ అంకితభావంతో ప్రజాసేవ చేస్తున్నారని శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఏ షరీఫ్ కొనియాడారు. బుధవారం ఉదయం 19వ డివిజన్ గ్రీన్ ల్యాండ్స్ మండపంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఉయ్యూరు రోటరీ క్లబ్ వారి సహకారంతో, శాసనసభ్యులు గద్దె రామమోహన్ నేతృత్వంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఎం.ఏ షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 30 మందికి కంటి ఆపరేషన్లు, 320 మందికి కళ్ళజోళ్ళను వైద్యులు సూచించారు. మిగిలిన వారికి మందులు అందజేశారు. గద్దె రామ్మోహన్ ఎప్పుడూ కూడా ఒక అంకితభావం, క్రమశిక్షణ, విధేయతతోనే రాజకీయులు చేస్తుంటారని, ఆయన పనితీరు వల్లే తూర్పు నియోజకవర్గం తెదేపాకు బలమైన నియోజకవర్గంగా మారిందన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని యావత్తు తెలుగుజాతి జగన్‌ను ఛీదరించుకుంటుందన్నారు. ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్పుపై తెలుగుదేశం, ఎన్టీఆర్ అభిమానులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలను పక్కదారి పట్టించేందుకు తప్పుడు రాతలతో, అసభ్య పదజాలాలతో పోస్టర్లు తయారు చేసి వైకాపా నేతలు సోషల్ మీడియాలో పెట్టడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్చడం దారుణం

● భీమిలిలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



భీమిలి: ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పును ఖండిస్తూ నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. బుధవారం ఉదయం భీమిలి గంట స్తంభం కూడలి (బజార్ దగ్గర)లో శ్రేణులు నిరసన దీక్ష చేపట్టారు. మొదటిగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకేస్తూ సంతకాల సేకరణ చేపట్టారు. ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని కోరుతూ పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలోనే విజయవాడ అభివృద్ధి

● ఎంపీ కేశినేని నాని వెల్లడి



విజయవాడ: పశ్చిమ నియోజకవర్గం, జండా చెట్టు సెంటర్, వన్‌టౌన్ నందు నూతనంగా ప్రారంభించబడిన పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనాబ్ జలీల్‌ఖాన్‌తో కలిసి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య బద్ధంగా టీడీపీ పనిచేస్తోందని, 40 ఏళ్ల టీడీపీ చరిత్రలో ఇక్కడ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, రాజు సోలంకి సొంత స్థలాన్ని పార్టీ ఆఫీస్‌కి విరాళంగా ఇవ్వడంతో పాటు ఆఫీస్ మొత్తం కూడా సొంత ఖర్చుతో నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అంటేనే కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల కలిసి మెలిసి ఉంటారని అన్నారు. 2019 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇక్కడి నుంచి వచ్చిందన్నారు. విజయవాడ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న ఆయన విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్‌రెడ్డి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయడం చేతగాక ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య జగన్‌రెడ్డి విద్వేషాలు రెచ్చగొడుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డి మోసాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం దారుణం

● విశాఖ పశ్చిమలో టీడీపీ శ్రేణుల నిరాహార దీక్ష



విశాఖ పశ్చిమ: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు సూచనల మేరకు టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 56,90 ,89 వార్డ్ కార్పొరేటర్లు శరగడం రాజశేఖర్, బొమ్మిడి రమణ, దాడి రమేష్, 57,90,91,52 వార్డ్ అధ్యక్షులు పెంటకోట అజయ్ బాబు, యలమంచిలి ప్రసాద్, సత్తిరాజు, వాసుదేవరావు, ముఖ్య నాయకులు మల్ల అప్పారావు, నరవ అనూష, కుమార్, నందవరపు సోములు, పొలిమేర సీతారాం, బలభద్ర రాజు, శ్రీనివాస చౌదరి, ప్రవీణ్, రంజిత్, కొల్లి అప్పారావు, కనక కుమార్, అంగటి మూర్తి, నాగల రాజు, కామాకుల చంద్రరావు, సురేష్, నర్సింగ్, అరుణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనంతా బాదుడే బాదుడు

● రైల్వేకోడూరులో కస్తూరి విశ్వనాథనాయుడు నిరసన



రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట గ్రామపంచాయతీ నందు జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కస్తూరి విశ్వనాధ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఐదు సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజలపై భారం పడేలా ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని, రాష్ట్ర విభజనతో లోటు విద్యుత్ కలిగిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిద్దిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ఏకంగా ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల పైన రూ.16611 కోట్ల భారం వేశారని, విద్యుత్ సంస్థలను తనఖా పెట్టి తెచ్చిన రూ.26261 కోట్లు దారి మళ్లించారని మండిపడ్డారు. పోలవరం జల విద్యుత్ కేంద్రాన్ని ఉద్దేశ్యపూర్వకంగా జ్యాం చేయడంతో పాటు సోలార్, విండ్ విద్యుత్ ఒప్పందాల రద్దు చేయడంతో రాష్ట్రంలో అప్రకటిత కరెంట్ కోతలు అమల్లో ఉన్నాయన్నారు. జగన్‌రెడ్డి పాలనలో నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితులు లేవు

● కళా వెంకట్రావు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు

ఎచ్చెర్ల: జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితులు లేవని, నిత్యావసరల ధరలతో పాటు ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచారని ఎచ్చెర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి కళా వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎచ్చెర్లలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక పానలపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లెంక



శ్యామలరావు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి దోపిడీ పాలనపై ప్రజల్లో చైతన్యం కల్పించాలి

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం మండలం నర్సాపాలెం గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో నియోజవకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు తెలియజేస్తూ రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి దోపిడీపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న



ప్రతిభావంతులు మాజీ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరు

● పాడేరులో టీడీపీ శ్రేణుల నిరసన దీక్ష



పాడేరు: ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును రాష్ట్ర వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. బుధవారం జిమాడుగుల, పాడేరు మండల నాయకులు కార్యకర్తలతో కలిసి పాడేరు పాత బస్టాండ్ కూడలి వద్ద నిరసన వ్యక్తం చేశారు. మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేం నిర్వహించిన శ్రేణులు అనంతరం దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాడేరు, జిమాడుగుల మండలాల మండల నాయకులు, రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ సభ్యులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కాకాణి అక్రమాలకు అడ్డాగా సర్వేపల్లి



సర్వేపల్లి: టీడీపీ హయాంలో సర్వేపల్లి అభివృద్ధికి మారుపేరు అయితే, వైసీపీ ప్రభుత్వంలో మంత్రి కాకాణి గోవర్ధన్ ఆధ్వర్యంలో అక్రమాలకు అడ్డాగా మారిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఏ ఊరికి వెళ్లినా ఏ వీధిలో పర్యటించినా టీడీపీ హయాంలో మేం చేసిన పనులే కనిపిస్తున్నాయని, ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక అయిన దేగపూడి-బండేపల్లి కాలువకు నేను నిధులు తెచ్చి పనులు ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వం మారగానే కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను కాకాణి గోవర్ధన్ రెడ్డి బెదిరించి తరిమేశారని, ఎమ్మెల్యేగా రెండో సారి గెలిస్తే ఆర్నెళ్లలో కాలువ పనులు పూర్తి చేయిస్తానని కాకాణి ప్రగల్భాలు పలికాడన్నారు. మూడున్నరేళ్లవుతున్నా కాలువ ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈ 40 నెలల పాలనలో ఆయన సాధించినదేమిటంటే.. అక్రమ మైనింగ్‌తో కోట్లు గడించడం తప్ప చేసిందేమి లేదన్నారు. వెంకటాచలం మండలంలో పర్యటించినప్పుడు కాకాణి అండ్ బ్యాచ్ 30 అడుగుల మేర తవ్వేసిన గ్రావెల్ గుంతలు చూస్తే కడుపుమండిపోతోందని, కోట్ల విలువైన భూములను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారి సోమిరెడ్డి ఆక్షేపించారు. ఈ అవినీతి, అక్రమాలకు చెక్ పడి మళ్లీ అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చూడాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీని గెలిపించాలని సోమిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్

● రాజాంలో కోండ్రు మురళి నిరసన



రాజాం: తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని ఆయన పేరుతో ఉన్న హెల్త్ యూనివర్సిటీకి పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ రాజాంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కోండ్రు మురళీ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని, ఎన్టీఆర్ పేరు మార్చడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బీసీలను పైకి తెచ్చినందుకే
ఎన్టీఆర్ అంటే
జగన్ రెడ్డికి గిట్టదు!
NTR
అధికారంలోకి రాగానే...
ఎన్టీఆర్ పేరుతో ఉన్న పథకాలు రద్దు చేసాడు
ఎన్టీఆర్ పేరుతో ఉన్న పథకాల పేర్లు మార్చేసాడు
ఎన్టీఆర్ విగ్రహాలు పగలగొట్టించాడు
ఎన్టీఆర్ కుటుంబాన్ని రోడ్డుకీడ్చాడు
ఇప్పుడు ఎన్టీఆర్ పేరు లేకుండా చేస్తున్నాడు
మొత్తంగా పేదలు తమ గుండెల్లో
ఎన్టీఆర్‌కు కట్టిన గుడిని
కూల్చే కుట్ర చేస్తున్నాడు


INNSKILL
బి.టెక్ చదివిన విద్యార్థులకు
హైదరాబాద్, యూరప్‌లలో
సైబర్ సెక్యూరిటీ
ఉద్యోగ అవకాశాలు
చదువు
పాసైన సంవత్సరము
మార్కులు
స్కిల్స్
B.Tech, BCA, MCA
(Computer Science/IT Background)
2020, 2021, 2022
70% (Minimum)
Java, J2EE, HTML, CSS, Java Script
SQL, Springboot, React/Angular
గమనిక: కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి.
శిక్షణ సమయంలో స్టైఫండ్ ఇవ్వబడును
TDP Empowerment Centre
అవసరమైన వారికి సైబర్ సెక్యూరిటీకు సంబంధించిన శిక్షణ ఇవ్వబడుతుంది
CADRE WELFARE 2.0
ఆసక్తిగలవారు వారి వివరములను
+91 89506 74837, 94943 83663
లకు వాట్సప్ పంపండి
Helpline
+91 86453 50888
Email
Info@nritdp.Com
Website
www.nritdp.Con